Regd. No. H. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

చీరెలలో శ్రేష్టమైనవి....
కంజీవరం – ధర్మవరం
ఇవి చాలా కాలం మన్నుతాయి—అందంగా
ఉంటాయి—నమ్మదగినవి
స్టాకు సరిగ్రొత్తగా వచ్చినది
బుల్‌చంద్ అండ్ కో
"సిల్కు-ప్యాలెస్", ఆబిడ్ రోడ్. ఫోన్: 42883
[Khan & Sons]

ఆంధ్రజనత

సంపాదకుడు: కె.యస్. సుబ్రహ్మణ్యం

చిరకాలము అందము చెడకుండా
ఉండే రమ్యమైన దుస్తులు
వీనస్
డ్రెసెస్
బిల్డీ రెడీ మేడ్ దుస్తులు
తయారు చేయువారు
Prop. T. చలపతిరావు & బ్రదర్స్
N.O. పారక్ రోడ్ విజయవాడ. | 5407 రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్.
గమనిక:- ఆర్డర్‌పై టైలరింగ్ చేయబడును.

సంపుటి 5 హైదరాబాద్, ఆదివారం, 19-7-1959 సంచిక 25

కేరళలో వెంటనే సాధారణ ఎన్నికలు జరపటం తప్పనిసరి

రాష్ట్రపతికి ఢానుపిళ్లే విజ్ఞప్తి

కమ్యూనిస్టు ప్రభుత్వం వైదొలగాలని మన్నత్ పద్మనాభన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 18

విమోచన సమర సమితి నాయకుడు శ్రీ మన్నత్ పద్మనాభన్, ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ పట్టంథాను పిళ్ళై నేడు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌గారిని వేరు వేరుగా కలుసుకొని, కేరళ పరిస్థితిని ఆయనకు వివరించారు.

కేరళలో చట్టబద్ధమయిన పరిపాలన అనేది లేనేలేదని పై నాయకులిద్దరూ రాష్ట్రపతికి విన్నవించినట్టు, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం కలుగజేసుకోవాలని కోరినట్టు తెలుస్తున్నది.

శ్రీ పద్మనాభన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీతో 41 సమిషాలేపు సంభాషణ జరిపారు.

కేరళ నుంచి వచ్చినముగ్గురు న్యాయవాదులు కూడా శ్రీ సాదిక్ అలీని కలుసుకొన్నారు.

కమ్యూనిస్టులు అధికారం నుంచి తప్పుకొనటమే తమ లక్ష్యమనీ, లక్ష్యం సిద్ధించేవరకు ఉద్యమాన్ని కొనసాగించగలమనీ శ్రీ మన్నత్ పద్మనాభన్ రాష్ట్రపతికి తెలియజేశారు.

కేరళలో తిరిగి ఎన్నికలు జరగటం తప్పనిసరి అని శ్రీ ఢానుపిళ్లే రాష్ట్రపతికి విన్నవించారు.

కేరళలో ప్రస్తుత పరిస్థితిని గూర్చి ప్రజల కష్టాలను గూర్చి ఉన్నది ఉన్నట్టుగా రాష్ట్రపతికి వివరించానని సమావేశానంతరం శ్రీ పద్మనాభన్ విలేఖరులతో అన్నారు. హోం మంత్రి శ్రీ పంత్‌తో కూడా ఇదేవిధంగా సంప్రతించినట్టు ఆయన తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొన్నప్పటంలో కమ్యూనిస్టులు పెద్ద చిక్కులేవీ తెచ్చి పెట్టలేనని తాను రాష్ట్రపతికి నచ్చజెప్పినట్టు శ్రీ ఢానుపిళ్ళే విలేఖరులతో అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో కొత్త ఎన్నికలు జరగటానికి పి.ఎస్.పి. అంగీకరించగలదా అన్న ప్రశ్నకు ఆయన ఇలా సమాధానమిచ్చారు:

"వారు (కమ్యూనిస్టులు) రాజీనామాకు సిద్ధపడటం లేదు కాబట్టి ఈ ప్రశ్నే ఉదయించదు. వాళ్ళు లైటుకు నమిచినదాకా ప్రస్తుత ఉద్యమాన్ని కొనసాగించవలసిందే."

కేరళ నుంచి వచ్చిన న్యాయవాదుల ప్రతినిధి వర్గం హోం మంత్రిని కలుసుకొని "కేరళలో కేంద్ర జోక్యానికి చట్టరీత్యా ప్రతిబంధకాలు లేవని" వివరించారు.

ఇతర రాష్ట్రాలవారికి యదార్థ పరిస్థితి విశదీకరణ

త్వరలో ముఖ్య పట్టణాలకు వెళ్ళనున్నట్టు శ్రీ శంకర్ వెల్లడి

క్విలన్, జూలై 18

గాంధీ గ్రామ్‌లో మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ను కలుసుకొని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ నిన్నరాత్రి పొద్దుపోయిన తర్వాత ఇక్కడకు వచ్చారు.

శ్రీ ఢేబర్‌తో తాను జరిపిన చర్చల వివరాలను వెల్లడించడానికి శ్రీ శంకర్ నిరాకరించారు. కాంగ్రెస్ సంస్థ ఇటీవలి కేరళ సంఘటనలను గురించి తాను చర్చాగోష్ఠి సంభాషణలు మాత్రమే జరిపినామని శ్రీ శంకర్ అన్నారు.

శ్రీ ఢేబర్ సలహాను పురస్కరించుకొని, కమ్యూనిస్టు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ తాను సమర్పించిన మెమొరాండాన్ని విడుదల చేయటానికి అనుమతి ఇవ్వవలసిందిగా రాష్ట్రపతిని అర్థించినట్టు శ్రీ శంకర్ తెలియజేశారు. నేడో రేపో సమాధానం రాగలదని ఆశిస్తున్నట్టు కూడా ఆయన వెల్లడించారు.

కేరళ పరిస్థితులకు సంబంధించి కమ్యూనిస్టులు సాగిస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించడానికిగాను తాను త్వరలో అన్ని రాష్ట్ర రాజధానులకు వెళ్ళటానికి ఒక కార్యక్రమం నిర్ణయించుకొనటం జరిగిందని శ్రీ శంకర్ అన్నారు. దేశంలోని ముఖ్య ప్రదేశాలకు ఒకటి రెండు కాంగ్రెస్ బృందాలు పట్టులను కూడా పంపనున్నామని ఆయన అన్నారు.

కేరళ ఉద్యమం కోసం లక్ష రూపాయల నిధి

బొంబాయిలో సంఘం ఏర్పాటు

బొంబాయి, జూలై 18

విమోచనోద్యమం సాగిస్తున్న కేరళ ప్రజల సహాయార్థం నిధిని పోగుచేయడానికి గాను "కేరళ స్నేహితులు" అనే సంఘాన్నొకదానిని నిన్నటి ఉదయం ఇక్కడ స్థాపించారు

వాలంటీర్ల ద్వారా ఒక లక్ష రూపాయలను పోగుచేయడానికి పై సంఘం నిశ్చయించినది. ఈ సంఘానికి శ్రీ కె.ఎమ్. మున్షీ అధ్యక్షులు. ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎమ్. హారిస్, ప్రొఫెసర్ సి.ఎల్. మీరాలా, శ్రీ జి.పి. నాయర్‌లు కూడా ఈ సంఘంలో జేరారు.

డాక్టర్ రాధాకృష్ణ ఫ్రాంక్ ఫర్ట్ చేరిక

ఫ్రాంక్‌ఫర్ట్(పశ్చిమ జర్మనీ), జూలై 18

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ నేడు న్యూయార్క్ నుంచి ఇక్కడకు వచ్చారు.

ఫ్రాంక్‌ఫర్ట్‌లోని భారతీయులు ఉపరాష్ట్రపతి విమానం నుంచి దిగుచుండగా పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేసారు. విమానం దిగినచోటి నుంచి ఆయన పడిచే మార్గంలో నీలిరంగు వస్త్రం పరచబడినది.

కవులు, వ్యాస రచయితలు, నవలా రచయితల సంస్థ (పి.ఇ.ఎన్.) 18 వ మహాసభలో డాక్టర్ రాధాకృష్ణ పాల్గొంటారు. ఆయన ఇక్కడ వారం రోజులు గడిపి విమానంలో స్వదేశానికి తిరిగి వెడతారు.

కేంద్ర వేతనాల సంఘం నివేదిక

వెంటనే ప్రకటించాలని పార్లమెంట్ సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 18

వెంటనే నివేదికను ప్రకటించవలసిందిగా ప్రభుత్వం కేంద్ర వేతనాల సంఘాన్ని కోరాలని పార్లమెంట్ సభ్యులు నలుగురు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

నివేదికను ప్రకటించటానికి వ్యవధి ఉన్న పక్షంలో మరొకసారి తాత్కాలిక సహాయాన్ని ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తి చేసిన సభ్యుల పేర్లివి:

శ్రీయుతులు ఎస్. ఎమ్. బెనర్జీ, ప్రభాత్‌కార్, రాజబహదూర్ గౌర్, అరవింద ఘోష్లాల్. 1957 వ సంవత్సరం సెప్టెంబర్‌లో ప్రారంభమైన కమిషన్ వేతనాల సంఘం పరిశీలన ఇంతవరకు పూర్తిగాకపోవటం అసమంజసమనీ, మరి కొంత తాత్కాలిక సహాయం ఇవ్వని పక్షంలో అసంతృప్తి ప్రబలగలదని వారు హెచ్చరించారు.

బెంగుళూరు ఫుట్‌బాల్ పోటీలో హైదరాబాద్ జట్టు విజయం

బెంగుళూరు, జూలై 18

నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన స్టాఫర్డ్ ఛాలెంజికప్ ఫుట్‌బాల్ పోటీలో హైదరాబాద్ ఫుట్‌బాల్ అసోసియేషన్ గెలుపొందినది.

హైదరాబాద్ జట్టుతో పోటీచేసిన ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ జట్టు ఒక్క గోలుకూడా కొట్టలేకపోయినది. హైదరాబాద్ జట్టు ఐదు గోల్స్ కొట్టి ఫైనల్ పోటీని గెలిచినది.

వచ్చే నవంబర్‌లో "జనవాణి దినం"

సోషలిస్టుపార్టీ జాతీయ సంఘం నిర్ణయం

హైదరాబాద్, జూలై 18

వచ్చే నవంబర్ నెల 26వ తేదీన "జనవాణి దినాన్ని" జరపాలని సోషలిస్టుపార్టీ జాతీయ సంఘం నేడు ఇక్కడ సమావేశమై నిశ్చయించినది.

"జనవాణి దినం"న కార్మికులు, కర్షకులు ఢిల్లీకి వెళ్ళి ప్రధాన మంత్రికి తోర్కెల పత్రాన్ని సమర్పిస్తారు.

ఐదారు సమావేశంలో సోషలిస్టు పార్టీ నిశ్చయించినట్టు 1960 వ సంవత్సరంలో ప్రారంభించదలచిన జాతియోద్యమానికి "తొలిమెట్టు" గా పైచర్య తీసుకొనడమవుతున్నది.

వచ్చే డిసెంబర్ నెల 29,30,31 తేదీలలో పార్టీ జాతీయ మహాసభలు కోయంబత్తూర్‌లో జరుగుతాయని కేంద్ర కార్యాలయం ప్రకటించినది

పార్టీ నేషనల్ కమిటీవర్గాటుచేసిన పార్లమెంటరీ బోర్డుకు శ్రీ బాలేశ్వర్ దయాల్ అధ్యక్షులుగా, శ్రీ జి. రాములు కార్యదర్శిగా, శ్రీయుతులు బద్రివిశాల్ పిట్టి, ఎస్. ఎ. టాటారి శ్రీరామ్ ఇకాబ్, శ్రీమతి శాంతినాయక్ సభ్యులుగా ప్రకటించబడ్డారు.

నేషనల్ కమిటీ కేరళ పరిస్థితిపై నేడు చర్చ జరిపినది. రేపు కూడా చర్చ కొనసాగుతుంది. డాక్టర్ రామ మనోహర్ లాల్ లోహియా ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొంటున్నారు.

కచ్ జిల్లాలో వరద బీభత్సం

17 మంది మరణం, 50 లక్షల ఆస్తి నష్టం

రాజకోట, జూలై 18

గత వారం కచ్ జిల్లాలో వరదల ఫలితంగా 17 మంది మరణించారని, 50 లక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం జరిగినదని బొంబాయి ఉపమంత్రి శ్రీ భవాన్‌జీ థాకర్ నేడు ఇక్కడ వెల్లడించారు.

ఖుజ్ నుంచి బొంబాయి వెడుతూ ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో ఆయన పై విషయాన్ని వెల్లడించారు. శ్రీ థాకర్ గత వారంరోజులుగా వరదలు సంభవించిన ప్రాంతాలలో పర్యటించారు. వరదలవల్ల ఖుజ్ ప్రాంతంలో 18వందలమంది నిరాశ్రయులైనవారని, వారికి ప్రభుత్వ సహాయం లభించే ఏర్పాట్లు జరుగుతున్నాయనీ ఆయన వెల్లడించారు.

రోమ్, జూలై 18

గత 40 రోజులుగా జరుగుతున్న ఇటాలియన్ రేవుకార్మికుల సమ్మె నేడు ముగిసినది.

గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు సౌకర్యాలు

సత్వరాభివృద్ధిని సాధించటానికి కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన

మద్రాసు, జూలై 18

గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు రవాణా సౌకర్యాలను మరింత త్వరితగతిని అభివృద్ధి చేయటానికి సంబంధించిన ఒక ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజబహదూర్ నేడు ఇక్కడ వెల్లడించారు.

మద్రాసు రాష్ట్ర హైవేస్ ఇంజనీర్ల సంఘం వార్షిక సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంగా శ్రీ రాజబహదూర్ పై విషయాన్ని వెల్లడించారు. పై ప్రతిపాదన ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు నిర్మించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, అభివృద్ధి కేంద్ర ప్రజలకు లేక పంచాయతీలకు అప్పగించబడుతుంది. జిల్లాల వారీగానీ, తాలూకాల వారీగానీ రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల రోడ్ల ఆవశ్యకతను గూర్చి వివరంగా పటాలను రూపొందిస్తాయి. ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వమే ఖర్చును భరిస్తుంది రోడ్డు నిర్మాణం సామగ్రిని యంత్రాలను కేంద్ర ప్రభుత్వం సప్లై చేస్తుంది. అభివృద్ధి కేంద్ర ప్రజలు లేక పంచాయతీలకు సంబంధించినంత మట్టుకు స్థానిక ప్రజలు రోడ్లకు కావలసిన భూమిని ఇవ్వడమేగాక, మట్టితవ్వటం మొదలైన కాయకష్టం పనులు చేయించవలసి ఉంటుంది. ఈ పథకం ప్రకారం గ్రామీణ ప్రాంత ప్రజలుగానీ, పంచాయతీలుగానీ తామంతటతామే స్వయంగా పూనుకొని ప్రభుత్వం ఇవ్వజూపిన సహాయాన్ని స్వీకరించవలసి ఉంటుంది అని శ్రీ రాజబహదూర్ ప్రతిపాదనను వివరించారు.

రాష్ట్రంలో నెహ్రూ పర్యటన :

ప్రదర్శనలు జరపటం అనుచితం

కమ్యూనిస్టులకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, జూలై 18

ప్రధాని నెహ్రూ పర్యటన సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ప్రదర్శనలు జరపటం సముచితం కాదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్నటిదినం ఇక్కడ ఉద్ఘాటించారు.

శ్రీ సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయ భవనానికి నిన్నటిదినం శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, కేరళలో సంఘటనలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రంలో నెహ్రూ పర్యటన సందర్భంగా జరప దలచిన ప్రదర్శనలను ప్రస్తావించి ఈ పని రాష్ట్రానికి గాని, కమ్యూనిస్టు పార్టీకిగాని, రాష్ట్రప్రజలకు గానిగౌరవప్రదం కాజాలదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు ఒకవేళ ఈ ప్రదర్శనలు జరిగిస్తపక్షానికి, శ్రీ నెహ్రూపట్ల సర్వసాధారణంగా మన ప్రజలు అమిత ప్రేమాభిమానాలవారు కనుక, వాటిని ఎవరూ గమనించరని, పట్టించుకోరని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఇప్పటికైనా, ఈ అభ్యర్థనంలోనైనా కమ్యూనిస్టులు తెలివి తెచ్చుకొని, తమ సన్నాహాలకు స్వస్తి చెప్పడం మంచిదని, వారావిధంగా చేయగలరని తాను ఆశిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

భారతదేశ అగ్రనాయకులలో ఒకరైన శ్రీ రాజగోపాలాచారి కొత్త రాజకీయ పార్టీని స్థాపించటం విచారకరమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. రాజాజీ చాలా కాలం కాంగ్రెస్‌లో ఉండి ఘనత చేశారని, ఆయన కాంగ్రెస్‌లోనే ఉండి ప్రధాని శ్రీ నెహ్రూ, పండిట్ పంత్ వంటి నాయకులపై తన వలుకులిడిని ఉపయోగించి సంస్థను సంస్కరించటానికి ప్రయత్నిస్తే బాగుండేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టును తృతీయ ప్రణాళికలో చేర్చించగలమని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరంలోనే ఈ ప్రాజెక్టు పని ప్రారంభం కాగలదని ఆయన అన్నారు.

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కర్నూలు, శ్రీశైలం క్షేత్రాలను ఆగస్టు నెలారంభంలో సందర్శించవచ్చునని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

విదేశాంగ మంత్రుల సమావేశం

జెనీవా, జూలై 18

పశ్చిమ అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు నేడు గంటన్నర సేపు పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రితో చర్చలు జరిపారు. బెర్లిన్, జర్మనీ సమస్యలపై ఉభయుల విధానాలపై చర్చజరిగినది.

త్రోపులాటలో పడి 67 మంది మరణం

విషాదాంతమైన హాస్య ప్రదర్శన

సియోల్, జూలై 18

దక్షిణ కొరియాకు చెందిన పుసాన్ నగరంలో బహిరంగ హాస్య ప్రదర్శనాన్ని చూడటానికి వచ్చినసందర్భంలో ఒక దుస్సంఘటనకు గురియై ప్రేక్షకులలో 48 మంది స్త్రీలు, బాలురు మరణించారని పుసాన్ ప్రభుత్వ రేడియో నిన్నరాత్రి ప్రకటించినది ప్రదర్శన సమయంలో హఠాత్తుగా పెద్ద పెట్టున గాలి వర్షం ప్రారంభం కావడం వలన వేలకు వేలు ప్రేక్షకులు సమీపంలో మన్న ఆశ్రయాలు జేరుకోడానికి ప్రయత్నించగా, ఘోరమైన తొడతొక్కిడిప్రారంభమైనది.

పై సందర్భంలో 78మందికి గాయాలు తగిలినవి. వారిలో దరిమిలాన 14 మంది హాస్పిటల్‌లో మరణించారు.

ఈ హాస్య ప్రదర్శనాన్ని పుసాన్‌కు చెందిన ఒక పత్రిక ఏర్పాటు చేసి ప్రేక్షకులకు ఉచితప్రవేశంఇచ్చినది కొరియా దేశంలో పేర్కొనగన్న ముగ్గురు హాస్యగాళ్ళు ప్రదర్శనలో పాల్గొనడంవల్ల ప్రజలువేలాదిగా చూడడానికి వచ్చారు. కాని పై దుస్సంఘటనతో తప్పులు మటుమాయమై గోల, తోపులాటలతో ప్రదర్శన అంతమైనది.

రాష్ట్ర ఎగువసభకు ఉప ఎన్నిక

న్యూఢిల్లీ, జూలై 18

వచ్చే ఆగస్టు నెల 14 వ తేదీలోగా రాష్ట్ర ఎగువ సభకు ఒక సభ్యుని ఎన్నుకొనవలసిందిగా ఎన్నికల కమిషన్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని ఆదేశించినది.

శ్రీ మంతెన వెంకట సూర్యనారాయణరాజుగారు అసెంబ్లీ స్థానానికి ఇటీవల ఎన్నికైనందున ఎగువసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నారు. ఆయన స్థానంలో ఇప్పుడు కొత్తగా మరొక సభ్యుడ ఎన్నుకొనబడతారు. రాజీనామాను ఆమోదించటానికి ఈ నెల 25 వ తేదీ చివరి రోజుగా ప్రకటించబడినది. నామినేషన్ల ఉపసంహరణకు జూలై 30వ తేదీ వరకు వ్యవధి ఉన్నది.

భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్

న్యూఢిల్లీ, జూలై 18

భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షుడు దిగువ వ్యక్తులను కార్యవర్గ సభ్యులుగా నియమించారు: శ్రీ సి.ఎస్. చిత్తరంజన్ (మద్రాస్), శ్రీ ఆర్. సంపత్ (ఆంధ్రప్రదేశ్), శ్రీ పి.ఎస్. సూర్యనారాయణరావు (మైసూరు), శ్రీ జి.ఎస్. చౌదరి (బీహార్), శ్రీ ఐ. ఎమ్. జాన్సా (రాజస్థాన్), శ్రీ తారాచంద్ గుప్త (పంజాబ్), మరొక స్థానం తర్వాత భర్తీ చేయబడుతుంది.

బెంగళూరు సమావేశం తీర్మానాన్ని సారం సహకార పత్రికల నిర్వహణ విషయమై సలహా లివ్వటానికి గాను అధ్యక్షుడు దిగువ సభ్యులతో ఒక కమిటీని నియమించారు:

శ్రీయుతులు కె.ఏ. చక్రవర్తి, ఆర్. నరసింహన్, ఎమ్.ఆర్. కులకర్ణి, ఆర్. కె. శర్మ, సి. ఎస్. చిత్తరంజన్, కె. డి. ఉమ్రిగర్.

క్యూబా అధ్యక్షుని రాజీనామా

హవానా, జూలై 18

క్యూబా విప్లవ నాయకుడు, ప్రధాని అయిన డాక్టర్ ఫైడెల్ కాస్ట్రో తన రాజీనామాను ప్రకటించటంతోపాటు టెలివిజన్‌లో అధ్యక్షునిపై తీవ్ర విమర్శ చేస్తూ ఉండగా, అధ్యక్షుడు డాక్టర్ మాన్యుయల్ ఉరూటియా నిన్నరాత్రి పొద్దుపోయిన తర్వాత హఠాత్తుగా రాజీనామా చేశాడు.

ఉరూటియా విప్లవాత్మకమైన కొత్త శాసనాలపై ఆమోద ముద్ర వెయ్యటంలో జాప్యం వెయ్యటమే కాకుండా, "కాస్ట్రో కమ్యూనిస్టు" అని అంటా అనుకునేటట్టు చెయ్యటానికి ప్రయత్నించాడని డాక్టర్ కాస్ట్రో ఆరోపించారు.

బాటిస్టా ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్యూబాలో చెలరేగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించిన డాక్టర్ కాస్ట్రో ఈ సంవత్సరారంభంలో పదవికి వచ్చాడు.

డాక్టర్ ఉరూటియా మాజీన్యాయమూర్తి. దేశంనుంచి బహిష్కరింపబడిన ఈయనను డాక్టర్ కాస్ట్రో స్వదేశానికి రప్పించాడు. అతనికి అధ్యక్ష పదవి ఇచ్చాడు.

టెలివిజన్‌లో కార్యక్రమాలను ప్రసారంచేయ్యక్తి డాక్టర్ కాస్ట్రో ప్రసంగాన్ని మధ్యలో ఆపి, డాక్టర్ ఉరూటియా రాజీనామా చేసినట్టు ప్రకటించాడు అతర్వాత డాక్టర్ కాస్ట్రో దీనివల్ల (డాక్టర్ ఉరూటియా రాజీనామా వల్ల) సమస్యలు పరిష్కరించబడగలవని అన్నాడు.

అటు తర్వాత, హఠాత్తుగా మంత్రివర్గ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేశారు. విప్లవాత్మక శాసనాల మంత్రి శ్రీ అస్వాల్డో డోర్టికోస్‌ను డాక్టర్ ఉరూటియా స్థానంలో అధ్యక్షుడుగా నియమించారు.

ఈతరోగా డాక్టర్ ఉరూటియా ప్రధాని సోదరుడు. పైనికాధిపతి ఆయన శ్రీ రాల్‌ను కలుసుకొని తనను, తన కుటుంబ సభ్యులను సురక్షితంగా ఇంటికి పంప వలసిందిగా కోరాడు క్యూబా విడిచిపెట్టి వెళ్ళదలచుకోలేదని ఆయన అన్నాడట.

డాక్టర్ కాస్ట్రో సంగతేమిటో వెంటనే తెలియజేయలేదు. కాని టెలివిజన్ కేంద్రం మాత్రం డాక్టర్ ఉరూటియా రాజీనామా చెయ్యాలనీ, డాక్టర్ కాస్ట్రో పదవిలో ఉండి తీరాలనీ కోరుతూ వందల్లాది సందేశాలు వస్తున్నట్టు ప్రకటించినది.

అమెరికాలో రాకెట్ ప్రయోగాల వైఫల్యం

వాషింగ్టన్ వర్గాల ఆందోళన

వాషింగ్టన్, జూలై 18

గత ఐదు నెలలుగా రాకెట్లను, క్షిపణులను ప్రయోగించటానికి జరిగిన పెక్కు ప్రయత్నాలు విఫలం కావటం ఇక్కడ ఆశాభంగం, ఆందోళన కలిగిస్తున్నది.

మూడు రోజులలో రెండు రాకెట్ ప్రయోగాలు, ఒక ఉపగ్రహ ప్రయోగం విఫలమైనవి.

రక్షణ వ్యవహారాలలో నిపుణుడని చెప్పబడుతున్న సెనెటర్ హెన్నీజాక్సన్ (డెమోక్రాటిక్ పార్టీ) నిన్నటి రాత్రి ఇక్కడ ఒక ప్రకటనలో రష్యా కంటె అమెరికాలో అధునాధన యుద్ధసామగ్రి తక్కువ అని విమర్శించాడు. అమెరికాకు అణుశక్తిచోదిత జలాంతర్గాములు కూడా రష్యాకంటే చాలా తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. సెనెటర్ జాక్సన్ విమర్శ ఇక్కడ అన్ని వర్గాలనూ మరింత భీతావహులను చేసినది. ఈ అనుయుగంలో అమెరికా తనను తాను రక్షించుకొనగలదా అని పెద్దలు సందేహించటం ప్రారంభిస్తున్నారు.

గత గురువారంనాడు రెండు రాకెట్లు ప్రయోగించటానికి జరిగిన ప్రయత్నాలు విఫలమైనాయి. ఒక రాకెట్ అసలు నిలిచిన చోటు నుంచి నసేమిరా కదలలేదు. మరి నాలుగు గంటల తర్వాత ఒక ఉపగ్రహ వాహక రాకెట్‌ను ప్రయోగించారు. అయితేఅది చెప్పినట్టువినకుండా ఆటూ ఇటూ నడక ప్రారంభించటంతో దానిని భగ్నంచేయవలసి వచ్చినది.

గత గురువారంనాడు మరో రాకెట్ ప్రయోగానికి విఫల ప్రయత్నం జరిగినది. గత మంగళవారంనాడు మరో రాకెట్ 26 మెళ్ళ పైకి వెళ్ళి ఇంకా పైకి వెళ్ళటానికి తటాయించినది.

ఎర్నాకుళంలో వెయ్యి మంది మహిళల అరెస్టు

త్రివేంద్రం, జూలై 18

వచ్చే సోమవారం నుంచి రాష్ట్ర రాజధానిలో పికెటింగ్ కార్యక్రమాన్ని తీవ్రతరం చేయాలని విమోచన సమర సమితి త్రివేంద్రం శాఖ నిశ్చయించినది.

సోమవారంనాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కనీసం 250 మంది పికెటింగ్‌లో పాల్గొనగలరని సమితి ప్రకటించినది. సోమవారంనుంచి మహిళలు కూడా అధిక సంఖ్యలో పాల్గొంటారు.

రాష్ట్రం నలుమూలలనుంచి ఉద్యమం ఉధృతంగా సాగుతున్నట్టు వార్తలు వచ్చాయి ఎర్నాకుళం హైకోర్టు భవనంవద్ద మహిళలు గంటసేపు పికెటింగ్ జరిపినపుడు ఎక్కడి పనులు అక్కడ స్తంభించినట్టు వార్తలు వచ్చాయి. మొత్తం వెయ్యిమంది స్త్రీలు పికెటింగ్ జరిపినట్టు సమితి వర్గాల వారు ప్రకటించారు. ఎర్నాకుళం జిల్లా అంతటా 11 వందల మంది పికెటర్లను పోలీసులు అధికార కార్యాలయాల వద్దనుంచి తొలగించినట్టు అధికారికంగా ప్రకటించబడినది.

నాయకులపై కేసులు

తిరువాన్కూర్ – కొచ్చిన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పనంపల్లి గోవిందమీనన్, విమోచన సమర సమితినాయకుడు శ్రీ మన్నత్ పద్మనాభన్, ఆర్.ఎస్.పి. నాయకుడు శ్రీ బేబీజాన్, మరి ఐదుగురు మళయాళ దినపత్రిక సంపాదకులపై కేరళ పోలీసులు నేడు కేసులను రిజిస్టర్ చేసుకొన్నారు. పత్రికా సంపాదకులు ఒక వర్గాన్ని రెచ్చగొట్టేటట్టు వ్రాసారని, నాయకులు అదేధోరణిలో ప్రసంగాలు చేసారనీ కేసులు నమోదు చేయబడ్డాయి.

పైదు పత్రికా సంపాదకులలో కేరళ జనత పత్రికా సంపాదకుడు శ్రీ పట్టం థానుపిళ్ళే కూడా ఉన్నారు.

ఈవారంలోనే పోలీసులు కేరళ జనత, కౌముది అనే దిన పత్రికల కార్యాలయాలను పోలీసులు సోదా చేసారు.

(మిగతా 4 వ పేజీలో)

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు: 4950

ఆదివారం, జూలై 19, 1959

వికారినామ సంవత్సరం

ఆదివారం, జూలై 19, 1959,
ఆషాఢ శు॥ చతుర్థశి
చతుర్థ ఉ॥ 11-27
పూ॥ షా॥ రా॥ 10-28
వర్జ్యం ఉ॥ 8-50 మొ॥ 10-21వ॥

ఎట్టకేలకు

ఎట్టకేలకు వ్యవసాయ శాఖా మంత్యులు శ్రీ పి తిమ్మారెడ్డిగారు జంట నగరాలలో చౌక బియ్యం దుకాణాలను ఏర్పాటు చెయ్యటానికి అంగీకరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ మేయర్లు, ప్రముఖ కౌన్సిలర్లు శ్రీ తిమ్మారెడ్డి గారితో జరిపిన చర్చల ఫలితంగా హైదరాబాద్‌లో 10, చౌక బియ్యం దుకాణాలను, సికింద్రాబాద్‌లో 12 చౌకబియ్యం దుకాణాలను ఏర్పాటు చెయ్యబోతున్నారు. వీటిలో కొంచెం ఇంచుమించుగా రూపాయకు 2 శేర్ల బియ్యం ఇస్తారు.- నెలకు 150 రూపాయలలోపు ఆదాయం కలవారికి మాత్రమే ఈ దుకాణాలలో బియ్యం కొనటానికి పర్మిట్లు లభిస్తాయి. మునిసిపల్ కౌన్సిలర్లు తమ తమ వార్డులలోని అల్పాదాయ వర్గాల వారికి పర్మిట్ కార్డులు జారీ చేస్తారు. ప్రతి డిపోకు వారానికి 10 టన్నుల మధ్య రకం బియ్యం ప్రభుత్వం సరఫరా చేస్తుంది.

చౌక ధాన్యం డిపోలను నెలకొల్పటం విషయంలో చాలా జాప్యం జరిగినప్పటికీ, ఇప్పటికైనా ఈ ప్రతిపాదనను అమలు పరచినందుకు మంత్రిగారిని, కార్పొరేషన్లను అభినందించవలసిందే. అయితే, ఈ దుకాణాలను ఏర్పాటు చేయటంలో గల ఉద్దేశం పూర్తిగా నెరవేరాలంటే, ప్రస్తుతం చేస్తున్న ఏర్పాట్లు సరిపోవు. 100 చదరపు మైళ్ళ విస్తీర్ణం, 10 లక్షల జనాభా గల రాజధానిలో 62 చౌక బియ్యం డిపోలు సముద్రంలో నీటి బొట్టుతో సమానమని ప్రత్యేకించి చెప్ప నవసరం లేదు. పర్మిట్ కార్డులు పొందటానికి నిర్ణయించిన ఆదాయ పరిమితి చాలా తక్కువగా ఉన్నది. ఇది అంత మెచ్చదగిన విషయం కాదు. ఆదాయ పరిమితిని హెచ్చించి, మధ్య తరగతి వారికి కూడా ఈ సౌకర్యం లభించేటట్టు చూడటం ధర్మం. ఇంతేగాక, కనీసం వార్డుకు రెండు దుకాణాలైనా ఉంటేనే కాని బీద ప్రజలకు తగినంత ఆహారం లభించటం గాని, ఈ డిపోల వల్ల మార్కెట్టు ధరలు తగ్గటం కాని సంభవం కాదు. ధరను ఇంకా తగ్గించటానికి అవకాశం ఉన్నదేమో కూడా ప్రభుత్వం పరిశీలించటం మంచిది.

కౌన్సిలర్ల ద్వారా పర్మిట్ కార్డులు జారీ చేయటం ఉత్తమ పద్ధతి కాదేమో ననిమా అభిప్రాయం. ఈ పద్ధతి రాజకీయ సంబంధమైన అనేక వాగ్వాదాలకు, వివాదాలకు, గందరగోళానికి దారి తీయవచ్చు. ఒక వేళ కౌన్సిలర్ ఈ విషయంలో సజావుగా ప్రవర్తిస్తాడని అనుకొన్నప్పటికీ, అతగాడు ఫలానా పైముకి, ఫలానా చోట ఉంటాడని గ్యారంటీ లేదుగా?

కేరళ ఉద్యమం అణగిపోతుందనటం అవివేకం

ప్రజలు కృతనిశ్చయులై ఉన్నారని గోవిందమీనన్ ప్రకటన

కలకత్తా, జూలై 16

బాల్గుచోట్ల కాల్పులు, 100 చోట్ల లాఠీఛార్జీలు, 80 వేలమంది అరెస్టులు, నాల్గువేలమందికి శిక్షలువిధించటం జరిగినంతమాత్రాన కేరళఉద్యమం అణగారిపోతుందనుకోవటం అవివేకమని కేరళ మాజీముఖ్యమంత్రి శ్రీ పానంపల్లి గోవిందమీనన్ నేడిక్కడ అన్నారు.

నేడే ఇక్కడికివచ్చిన శ్రీ మీనన్ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్‌ను కలుసుకొన్న తర్వాత పత్రికా విలేఖరులగోష్ఠిలో మాట్లాడారు.

కేరళలో కమ్యూనిస్టు ప్రజలు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారని రాష్ట్రప్రజలు రుజువుపరచదలచుకున్నారని ఆయన అన్నారు.

'ఎన్నికలు జరపాలి' కాదిల్కర్ అభిప్రాయం

ట్రివేండ్రం జూలై 17

కేరళలో ప్రస్తుతం చాలా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడి ఉన్నదని, ఈ ఉద్రిక్తతను తగ్గించటానికి రాజ్యాంగబద్ధమైన మార్గాన్ని చూపించకపోయినట్లయితే, మామూలు, వాతావరణాన్ని నెలకొల్పటం సాధ్యం కాదని పార్లమెంట్ స్వతంత్ర సభ్యుడు, సంయుక్త మహారాష్ట్ర సమితి నాయకుడు అయిన శ్రీ ఆర్. కె. కాదిల్కర్ నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

ప్రస్తుతం కేరళతో స్నేహపూర్వకమైన చర్చలు జరపటం అసంభవమనే చెప్పాలని ఆయన అన్నారు.

తిరిగి ఎన్నికలు జరపటం ద్వారా తమ అభిమతాన్ని తెలియజేయటానికి ప్రజలకు మళ్లీ అవకాశం కల్పించాలని శ్రీ కాదిల్కర్ అన్నారు.

అయితే, కేరళలో కేంద్రం జోక్యం కల్పించుకోవటానికి రాజ్యాంగ రీత్యా తగినంత కారణం కనిపించటం లేదని శ్రీ కాదిల్కర్ అన్నారు.

ఢేబర్‌తో శంకర్ చర్చలు

మద్రాసు, జూలై 17

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ ఇటీవల గాంధీగ్రామ్ వచ్చినప్పుడు, ఆయనతో తాను కేరళ పరిస్థితి గురించి చర్చించానని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ నేడు విమానాశ్రయంలో పత్రికా విలేఖరులకు తెలియజేసారు. కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి తీర్మానాన్ని ఇంకా తాను పరిశీలించలేదని, అందుచేత దానిపై వ్యాఖ్యానించజాలనని శ్రీ ఢేబర్ అన్నారు.

శ్రీ ఢేబర్ మధురైనుంచి ఇక్కడకు వచ్చారు. మళ్లీ ఆయన విమానంలో బొంబాయి వెళ్లిపోయారు.

భావేకు కృష్ణయ్యర్ ఆహ్వానం

మద్రాసు, జూలై 17

పార్టీ తటస్థవాదులకు అతీతంగా వ్యవహరించేవ్యక్తిగా కేరళ పరిస్థితిని పరిశీలించి, యథార్థాన్ని లోకానికి చాటవలసిందిగా కోరుతూ ఆచార్య వినోబాభావేకు ఆహ్వానం పంపానని కేరళ వ్యాయశాఖామంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ నేడిక్కడ ఒక విహారంగ సభలో వెల్లడించారు.

అయితే, ఆచార్యభావేనుంచి ఇంకా ఎట్టి సమాధానం రాలేదని శ్రీ కృష్ణయ్యర్ అన్నారు.

క్యూబా ప్రధాన మంత్రి పదవికి కాస్ట్రో రాజీనామా

హవానా, జూలై 17

క్యూబా ప్రధాన మంత్రి పదవికి డాక్టర్ ఫిడల్ కాస్ట్రో రాజీనామా సమర్పించినట్టు క్యూబాలో ఒక పత్రిక ప్రకటించినది.

విప్లవ ప్రభుత్వం ఏర్పడే సమయంలో పై పత్రిక డాక్టర్ కాస్ట్రోను సమర్థించినది.

రాయపూర్, జూలై 17

కోత్రా ధర్మల్ స్టేషన్ ఉత్పాదన శక్తి హెచ్చించటానికి నిశ్చయించబడినది.

"ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చెయ్యటమే కమ్యూనిస్టుల లక్ష్యం"

శ్రీ అశోక మెహతా ప్రకటన

కలకత్తా, జూలై 17

"ప్రజా స్వామ్యాన్ని ధ్వంసం చేయడానికే" కేరళలో ఎన్నికల ద్వారా కమ్యూనిస్టులు అధికారానికి వచ్చినట్లు ఏ పరిశీలక సంఘమైనా చెప్పక మానదని ప్రజా సోషలిస్టు నాయకుడు, పార్లమెంటు సభ్యుడు ఐన శ్రీ అశోక మెహతా నేటి రాత్రి ఇక్కడ అన్నారు. కేరళ ప్రజల హక్కులను సమర్థించడానికి గాను పశ్చిమ బెంగాల్ విద్యార్థులు, యువకులు ఏర్పాటు చేసిన సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ అశోక మెహతా పై విధంగా అన్నారు.

ప్రజలు కమ్యూనిస్టు పార్టీ యొక్క నిజస్వరూపం గుర్తించి జాగరూకతతో మెలగ వలసిన సమయం వచ్చినదని కూడా ఆయన హెచ్చరించారు. కేరళ ప్రజలు అణగారి నలిచివేయవలసిన పరిస్థితి ఏర్పడడం వల్ల వారు తిరిగి స్వేచ్ఛగా తలెత్తుకు తిరగడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.

భారత రాజ్యాంగ చట్టంలోని అంశాలను పేర్కొని దానిప్రకారం అవసరమైతే భారతాధ్యక్షుడు కేరళలో జోక్యం కలుగజేసుకోవచ్చునని కూడా ఆయన అన్నారు. కేరళలో భారతాధ్యక్షుడు జోక్యం కలిగించుకోవడం అవసరమని కొంత మందికి అనిపించకపోవచ్చుకాని అందుకుతగిన పరిస్థితి ఇప్పుడు ఏర్పడినదని మాత్రం ప్రతివారు అంగీకరిస్తారు అని శ్రీ అశోక మెహతా పేర్కొన్నారు. ఈ విషయమై రాజ్యాంగాన్ని కోవిదులు దీర్ఘంగా ఆలోచించాలని కూడా శ్రీ మెహతా అన్నారు.

కేరళ ప్రజలకు గత రెండున్నర సంవత్సరాలుగా కమ్యూనిస్టు ప్రభుత్వంతోగల అనుభవం ఇప్పుడు ఆందోళన పరంపరల రూపంలో ప్రకటితమౌతున్నదనీ, ఇంకా రెండున్నర సంవత్సరాల పాటు ఓపికపడితే కేరళ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్రాలు పూర్తిగా నశించిపోగలవని కూడా శ్రీ మెహతా అన్నారు.

భారత దేశంలో వేతనాల వ్యవస్థ

న్యూఢిల్లీ, జూలై 16

దేశంలోని వివిధ రంగాలలో నుండి సంపూర్ణంగా వేతన వివరాల్ని సేకరించడానికి ప్రస్తుతం జరుగుతున్న కృషి ఫలితంగా కావలసిన సమాచారం అంతా పూర్తిగా అందిన తర్వాత యావద్భారత దేశానికి వేతన సూచి పటాన్ని తయారు చేయాలన్న ప్రతిపాదనను జూలై 16వ తేదీన ఢిల్లీలో సమావేశంగాగల వేతన సమస్యల సారధ్య సంఘం వారు పరిశీలించగలరు.

కార్మిక మంత్రిత్వశాఖ వారేర్పాటు చేసిన యీ వేతన సమస్యల సారధ్య సంఘం జోనును నిర్ణయాల సందర్భంగా పాటించవలసిన ముఖ్య సూత్రాలను గురించి కూడా ఆలోచిస్తుంది ఇందుకు సంబంధించిన లోగడ వెలువడిన పెక్కు తీర్పులతోను, వాటి ఫలితంగా తేలిన సూత్రాలతోను ఒక విషయ వివరణ పట్టికను అప్పుడే తయారు చేశారు కూడా.

వ్యాపార సంస్థలు యీ సందర్భంగా అనుసరించవలసిన సముచిత సిద్ధాంతాలను వివరిస్తూ జాతీయ వినియుక్త ఆర్థిక పరిశోధనా సంఘం వారు చేసిన సిఫార్సులను గురించి కూడా వారు ఈ సమావేశంలో ఆలోచించగలరు.

ఈ గోష్ఠిలో వేతనాలకు సంబంధించిన సమాచార సేకరణను గురించీ, వేతన వ్యయాన్ని గురించీ పరిశీలించడం పై సంఘం వారు సాంఘిక భద్రతకు సంబంధించిన సమస్యలపై పరిశీలక సంఘం వారు అందజేసిన నివేదికను చర్చించగలరు.

ఆయుర్వేద వైద్య అభివృద్ధికి ఆసియా మండలి స్థాపన

సింహళ ప్రభుత్వ ప్రయత్నం

కొలంబో, జూలై 17

ఆయుర్వేద వైద్యానికి సంబంధించి ఆసియా మండలి నొకదానిని స్థాపించే విషయమై కొలంబో ప్రణాళికా దేశాలైన ఇండియా, పాకిస్తాన్, బర్మా, ఇండొనీషియాలను తమ ఉద్దేశాలను తెలుప వలసిందిగా సింహళ ప్రభుత్వం ఆరోగ్య మంత్రిత్వశాఖ త్వరలో కోరబోతున్నదని కొన్ని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

తూర్పు ఆసియాకు చెందిన ఆయుర్వేద వైద్యంలో పరిశోధనను, అభివృద్ధిని తోడ్పడే ఉద్దేశంతో లంక ప్రభుత్వం పై మండల స్థాపన గురించి ఆలోచిస్తున్నది.

పై దేశాలు అంగీకరించిన పక్షంలో ఈ మండలిని కొలంబోలో స్థాపించాలని ప్రభుత్వం నిశ్చయించినది.

ఆంధ్రలో శ్రీ నెహ్రూ పర్యటన

ప్రదర్శనలు జరపడానికి కమ్యూనిస్టుపార్టీ సన్నాహాలు

హైదరాబాద్, జూలై 17

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని శ్రీ నెహ్రూ పర్యటన సందర్భంలో జరిగే సభలలో నల్లజెండాలను ప్రదర్శించటం, నినాదాలు చేయడం మొదలైన పనులుచేయవద్దని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ తనశాఖలకు ఆదేశించినది.

జూలై 21 వ తేదీన "కేరళ దినం" జరపడానికి కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్‌లో ఆటంకం చురుకుగా సన్నాహాలు సాగిస్తున్నది. కేరళలో కేంద్రం జోక్యం కలిగించుకోకూడదని శ్రీ నెహ్రూకు గట్టిగా తెలియజేయడానికి గాను ప్రధాని శ్రీ నెహ్రూ పర్యటన సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నది. ఈ ప్రదర్శనలను శాంతియుతంగానే జరపాలని, కేరళలో కేంద్రం జోక్యానికి ప్రజలు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో శ్రీ నెహ్రూకు వ్యక్తం చేయటానికి మాత్రమే పై ప్రదర్శనలు సాగించాలని కమ్యూనిస్టు పార్టీ తన శాఖలకు తెలియజేసినది.

హైదరాబాద్‌లో జూలై 28వ తారీఖున ప్రదర్శనలు జరపడానికి సర్వసన్నాహాలు జరుగుతున్నవి. గుంటూరు జిల్లా, నెల్లూరు జిల్లా సంఘాలు ఇదివరకే సమావేశమై ప్రదర్శన ఏర్పాటులు నిర్ణయించినవి.

శ్రీయుతులు సి. రాజేశ్వరరావు, సుందరయ్య, నాగిరెడ్డి, నారాయణరెడ్డి మొదలైన ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు జూలై 31వ తేదీన వివిధ జిల్లాలలోను సభలు ఏర్పాటుచేసి ఉపన్యసిస్తారట.

శ్రీ నెహ్రూరాక సందర్భంలో చిలకలూరు పేటనుంచి చీరాల వరకూ సైకిళ్ళ ఊరేగింపు కూడా జరుగుతుందట.

—స్వ. వి.

దక్షిణ ఆఫ్రికా జాతి విచక్షణ విధానం

ఐక్యరాజ్య సమితితో చర్చకై ప్రతిపాదన

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, జూలై 16

దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాతివిచక్షణ విధానాల ఫలితంగా ఆదేశంలో సంభవిస్తున్న సంఘర్షణలకు సంబంధించిన ఒక తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం కార్యక్రమంలో చేర్చవలసిందిగా భారత ప్రభుత్వం, మరొక 13 సభ్య దేశాలు నిన్నటి రోజున ఐక్యరాజ్య సమితిని కోరినవి.

ఈ సందర్భంలో సమర్పించిన ఒక మెమొరాండంలో 1958 సంవత్సరంలో సర్వసభ్య సమావేశంలో చేసిన ఒక తీర్మానాన్ని కూడా సమితి దృష్టికి తీసుకురాబడింది. ఈ ప్రతిపాదన ద్వారా దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం సమితి ప్రతిపాదనలను పాటించనందుకు సంతాపం, ఆందోళన ప్రకటిస్తూ, తన జాతి విచక్షణ విధానాన్ని పునరాలోచించుకోవలసిందిగా సదరు ప్రభుత్వాన్ని కోరటం జరిగింది.

టిబెట్ సమస్య

శాంతియుత పరిష్కారానికి భారత ప్రభుత్వం కృషి

తేజ్‌పూర్, జూలై 17

టిబెట్ సమస్యను సత్వరంగా, శాంతియుతంగా పరిష్కరించడానికి భారత ప్రభుత్వం, దలైలామా సర్వశ్రేయస్సు చేస్తున్నారని విదేశాంగ శాఖలో పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జె. గెన్ హసారికా నేడిక్కడ తెలియజేశారు.

పై ప్రయత్నాలే కనుక ఫలించినట్లయితే ప్రస్తుతం భారత దేశంలోఉన్న టిబెట్ శరణార్థులు తమ మాతృదేశానికి సంతోషంగా తిరిగి వెళ్ళగలరని మిస్సమరి శరణార్థుల కేంద్రంలో మాట్లాడుతూ ఆయన తెలియజేశారు.

టిబెట్ శరణార్థులు భారత దేశంలోని స్థితిగతులకు అనుగుణ్యంగా ప్రవర్తించాలని, అయాప్రాంతాల ప్రజలతో స్నేహం నెర్పరచుకోవాలని ఆయన పేర్కొన్నారు. పుట్‌హిల్స్, దిమాపుర్ జిల్లా కేంద్రాలను కూడా శ్రీ హసారికా దర్శించారు.

సంక్షిప్త వార్తలు

వాషింగ్టన్, జూలై 16

వారం వారం మామూలుగా జరిగే మంత్రివర్గ సమావేశం అనంతరం, అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, కార్మిక శాఖ కార్యదర్శి శ్రీ జేమ్స్ మిచల్, దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉక్కు పరిశ్రమ కార్మికుల సమ్మె గురించి చర్చలు జరిపారు.

○ ○ ○

వాషింగ్టన్, జూలై 16

అమెరికా ప్రజా ప్రతినిధుల సభ, సెనేట్‌ల ప్రతినిధులు రాజీపడి, విదేశాలకు ద్రవ్య సహాయం చెయ్యటం నిమిత్తం 3,558, 2,00,001 డాలర్లు చేటాయించాలని నిర్ణయించారు.

○ ○ ○ ○

ఢాకా, జూలై 17

ఈ నెలలో జరపదలచిన గవర్నర్ల సమావేశం ప్రస్తుతానికి వాయిదా పడినట్లు తూర్పు పాకిస్తాన్ మార్షల్ లా ఎడ్మినిస్ట్రేటర్ కరాచీ నుంచి వచ్చిన తర్వాత నేడిక్కడ ప్రకటించారు.

○ ○ ○

శ్రీనగర్, జూలై 17

సాంకేతిక వివరాలు అందినట్లయితే కాశ్మీర్‌కు వరద బెడద లేకుండా చెయ్యటానికి గాను కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చెయ్యగలదని, చేసి తీరాలని కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ హఫీజ్‌ద్ మహమ్మద్ ఇబ్రహీం నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

○ ○ ○ ○

సియోల్, జూలై 17

కొరియా రాజధాని సియోల్‌లో నేడు ఒక ప్రదర్శనను చూడవచ్చిన ప్రజలు వర్షంవల్ల పరుగిడి పోతుండగా ట్రాక్టరుడిలో 48 మరణించారు.

○ ○ ○ ○

కలకత్తా, జూలై 17

అఖిల భారత మైకా గని యజమానుల సమావేశం ఆగస్టు 8 వ తేదీన ఇక్కడ జరుగుతుంది.

కాశ్మీర్ వరదలవల్ల పాకిస్తాన్‌కు లాభం

శ్రీ కృష్ణమీనన్ వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 17

జీలం నది వరదల వల్ల ఒకవైపున కాశ్మీర్ ప్రజలు అపార కష్టనష్టాలకు గురి అవుతుండగా, మరొక వైపున దానివల్ల పాకిస్తాన్ కోటిరూపాయలు లాభం సంపాదించిన దని భారత రక్షణశాఖామంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు వెల్లడించారు.

కాశ్మీర్‌లోని వ్యాపారస్తులకుతెచ్చిన కోటిరూపాయలు విలువకేసే కలప వరదలమూలంగా పాకిస్తాన్‌కు కొట్టుకుపోయినదని శ్రీ కృష్ణమీనన్ అన్నారు. కాశ్మీర్ వరద బాధితుల సహాయార్థం ఢిల్లీ పురజనుల సంఘం ఏర్పాటుచేసిన ఒకసభలో ప్రసంగిస్తూ ఆయన పై విషయాలను తెలియజేశారు.

పాకిస్తాన్ పైకలపను తిరిగి ఇచ్చివేస్తుందని తాను ఆశిస్తున్నట్లు కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో తిరిగి వరదలు సంభవించవచ్చునని భయపడుతున్న వారు అలా భయపడవలసిన అవసరం లేదని, ప్రభుత్వం సేకరించిన సమాచారాన్ని బట్టి ఇప్పట్లో రెండవసారి వరదలు సంభవించడానికి అవకాశం కనిపించటం లేదని శ్రీ కృష్ణమీనన్ విశదపరచారు. ఇప్పటికే కాశ్మీర్ ప్రజలు వరదల కారణంగా నానా బాధలు పడుతున్నారని, అటువంటి సమయంలో ఆహార రహితమైన పుకార్లు పుట్టించి, వారికి మరింత భయం కలిగించడం మంచిపని కాదని ఆయన అన్నారు. ప్రస్తుతం కాశ్మీర్ ప్రజలకు కావలసినది సానుభూతి, సహాయం అంతే కాని భయసందేహాలను కలిగించడం కాదని ఆయన పేర్కొన్నారు.

కాశ్మీర్ వరదలు ఒకవైపు నుంచి వినాశనం చేస్తుంటే, మరొక వైపున విద్రోహ చర్యలు జరుగుతూండడం కాశ్మీర్ విషయంలో ఎక్కువగా విచారం కలిగించే సంగతి అని రక్షణ శాఖ మంత్రి అన్నారు. కాశ్మీర్‌లోయను వరదలు ఒక పక్క నుంచి ముంచెత్తుతుంటే మరొక పక్కన 80 మైళ్ళ దూరంలో సంఘ ద్రోహులు ఇళ్ళకు నిప్పు పెట్టారని శ్రీ కృష్ణమీనన్ వివరించారు.

వరదలవల్ల కాశ్మీర్‌లో సంభవించిన నష్టాన్ని తెలియజేస్తూ ఒక వెయ్యి ఇళ్ళు వరకూ నీళ్ళలో కొట్టుకు పోయినవని, నాలుగు లక్షల మంది నిరాశ్రయులైనారని, మొత్తం 10 లక్షలు మంది ప్రజలకు హాని కలిగిందని ఆయన పేర్కొన్నారు.

కనుక భారత ప్రజలు కాశ్మీర్ వరద బాధితులకు ఆహార ధాన్యాలు, బట్టలు, మందులు మొదలైనవి పంపించాలని, సాధనమైన తగు ఎక్కువగా సహాయం చెయ్యాలని శ్రీ కృష్ణ మీనన్ విజ్ఞప్తి చేశారు.

ప్రాణాలర్పించిన భారత సైనికులు

కృష్ణమీనన్ ప్రసంగానికి ముందు శ్రీ జె. జె. సింగ్ మాట్లాడుతూ కాశ్మీర్ వరద బాధితులకు సహాయం చేస్తూ 19 మంది భారత సైనికులు తమ ప్రాణాలను అర్పించారని తెలియజేశారు. శ్రీ సింగ్ ఇటీవలే కాశ్మీర్‌లో పర్యటనచేసి వచ్చారు.

సహాయ సంఘాధ్యక్షురాలు శ్రీమతి అమృతా అలీఖాన్ మాట్లాడుతూ కాశ్మీర్‌కు సత్వరమే సహాయం పంపించాలని కోరారు. ఢిల్లీ మేయర్ త్రిలోక్‌చంద్ కాశ్మీర్ సహాయనిధికి 101 రూపాయలను విరాళంగా ఇచ్చారు.

ఇప్పటికి 104 మంది మరణం

కాశ్మీర్‌లో వరద బీభత్సం

జమ్మూ, జూలై 17

జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రంలో వరదవారోజ్ఞాన్ని ఉత్సాహంగా జరుపుదలమూలంగా చనిపోయినవారిసంఖ్య 104వరకు పెరిగిందని తెలియ వచ్చినది.

ఇక్కడకు చేరిన అధికార సమాచారాన్ని బట్టి, పూంచ్ ప్రాంతంలో 45 మంది చనిపోయినట్టు తెలుస్తున్నది. మిరిలో 25 మంది మండిఅనేప్రాంతంలో నిద్రపోతుండగా ప్రవాహంలో కొట్టుకుపోయారు. మండీప్రాంతం పూర్తిగా ధ్వంసమైపోయినదట.

ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షలు

హైదరాబాద్, జూలై 17

ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షలు యీ నెల 19, 20, 21(ఆది,సోమ, మంగళవారము)లలో జరుగుతాయి. ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 వరకు ప్రతిరోజు రెండు ప్రశ్నపత్రములు ఉండును.

ఇంట నగరాల పరీక్షార్థులు తమ అనుమతి పత్రములను ప్రధాన కార్యాలయమునుండి పొందవలసి ఉండును. పరీక్షా కేంద్రములూ చాదర్ ఘాట్ కాలేజి ఏర్పాటు చేయనైనది.

రేపే మెమొరాండం విడుదల

ట్రివేండ్రం, జూలై 14

కమ్యూనిస్టు ప్రభుత్వంపై పెక్కు నేరారోపణలు కలిగియున్న కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మెమొరాండాన్ని వచ్చే సోమవారంనాడు పత్రికలకు విడుదల చెయ్యటం జరుగుతుందని కె.పి.సి.సి. ప్రధానకార్యదర్శి ఎమ్. కె. ముస్తఫా తెలియజేసారు.

జీవితం ఆనందమయం

నిజం చెప్తాన్నా: నేను అట్టే అందంగా మంచివాడనుకాను, కాని నా ఇన్నేళ్ల మనుగడలోనూ, ఎప్పుడో ఒకప్పుడు, కొంత తెలిసి కొంత తెలియక, ఎవరితో ఒకడికి, చేసిన ఏదో మేలును గుర్తించి, వరాలిచ్చే దేవత నా ఎదుట ప్రత్యక్షమై "నీవు చేసిన మేలుకు మెచ్చాను. కోరుకో, నీకు కావలసిన కోరిక"

-కవన-

శ్రీ ఆచంట జానకిరామ్

అంటే, నేను వెంటనే కోరుకుంటాను: "నాకు కావలసింది నిత్యసౌందర్యము-నిత్య సౌందర్యము-"

"ఇదేమిటి! మేకలు కోరుకోవా? మిద్దెలు కోరుకోవా? పెద్ద పెద్ద పదవులు కోరుకోవా? ఇదా, నీ కోరిక, ఇదే ఇచ్చాను. అన్నట్టు, నేనిచ్చేదేమిటి? నీ ఎదుటనే ఉన్నది. నిత్య సౌందర్యము!! సరే. ఇంతోటి పనుకూ నా కోరుకో" అంటే నేనంటాను "అసౌందర్యాన్ని అనుభవించడానికి కలిగిన అవకాశ్రీ. అవకాశమూ ప్రసాదించ మని అడిగాను"! అని, ఆ దేవత ప్రశ్నిస్తుంది: "అవును గానీ, ఆ శక్తీ, అవకాశమూ ఉన్నా, ఆ సౌందర్యాన్ని తనిని తీగా అనుభవించడానికి మరి విరంజీవత్వము అడిగించవా?" అని. అప్పుడు, నేను ఆ దేవతకు ఇలా సమాధానం చెప్తాను.

"అదుగో ఆలేగరక చిగురువైన నిలిచి ఉదయభామని ప్రతిబింబిస్తున్న ఆ మడుగు ముత్యానికి అయువెంత? ఆ తీగపైన తాండవిస్తున్న ఆకాశ రత్నానికి అయువెంత? సప్త వర్ణముల రెక్కలు, తపతప లాడిస్తూ, పూవుపూవుకు పరుగెత్తే ఆ సీతాకోక చిలుక మనుగడ ఎంత సేపు? అంత కంటె ఎక్కువ కాలము ఎందుకు, నాకు?" అని.

అయుః పరిమాణము మన చేతిలో లేదు, ఉన్నంత కాలమూ మాత్రమూ, ఆనందమయంగా గడపాలని నా యత్నము, అయితే, అనూహ్యమైన చీకటిలో కలసి వచ్చేదే రమ్యాలోకనము ద్వారా పున్నమరేయి పండు వెన్నెల ఆ చీకటి, యీ వెలుగూ రెండూ కలిస్తేనే, మన మానవ జీవితము. సౌందర్యోపాసకుని నిరంతర యాత్రలో కొన్ని రాత్రులు పండు వెన్నెల, కొన్ని రాత్రులు నక్షత్రాలే

శ్రీ ఆచంట జానకిరామ్ గారి ఆలోచనలు ఇతరుల ఆలోచనల కంటే రమ్యంగా ఉండాలి. అతని చేష్టలు ఇతరుల చేష్టల కంటే రమ్యంగా ఉండాలి. అతని ఆశయాలు యితరుల ఆశయాల కంటే రమ్యంగా ఉండాలి. కాబట్టి,

సౌందర్యానుభూతికి మెట్లు మూడు: అభిరుచి, పరిచయము, విచక్షణ జన్మకు మన అందరిలోనూ అందమయిన వస్తువులలో అందమయినవాటిలో ఇంతో అంతో అభిరుచిఉంటుంది ఈ అభిరుచిని అభివృద్ధిచేసుకుంటూ సుందర విషయాలతో పరిచయము యించుకొంటూ ఎప్పుడూ చేసుకోవాలి మనము ఇలా అలవరిచిన పరిచయమువల్ల విచక్షణ వర్ధిల్లుతుంది. ఈ విచక్షణతో పరిశీలించడంతోనే ఒక అద్భుతమైన సుందర పరిచయము కనిపిస్తుంది మనకు ఇదు కొంత నైసర్గికమైనది, కొంత మానవ నిర్మితమైనది.

సృష్టి స్వయం సంపూర్ణము. నిజమే. కాని, మానవుడుతన మేధాశక్తివల్లా, ఊహాబలంవల్లా, గొప్పచాకచక్యంవల్లా సృష్టిని మరింత సుందరవంతంగా చేయగలుగుతున్నాడు. ఇలా అనడము అహంభావము కాదు. ఆత్మవిశ్వాసము ముఖ్యంగా, చిత్రకళద్వారా సుందర దృశ్యాలకూ, సుందర వస్తువులకూ, సుందర అనుభవాలకూ ఒకరీతి శాశ్వతత్వము ఇయ్యగలుగుతున్నాడు కళాశాలి.

మొన్న, యీమధ్య, ఒకఉదయపు పూట అలా షికారుకువెళ్తూ నేను ఒక తోటప్రక్కగా విశ్రమించగా, ఆ తోటమాలి మెట్టతామరపడిని చక్కచేస్తూ, గాలికి విరిగిపోయిన ఒక రెమ్మను తోసి, యివతల పడవేశాడు. ఆ దృష్టవశాత్తూ ఆపూలగుత్తి నా ఒళ్ళోపడింది. ఆ పువ్వులలో అన్నీ ఎర్రనివేనా, ఒక్కపువ్వులో ఒక్కరేకమాత్రము నిలువునా నగము ఎర్రనిఎరుపూ, నగము పదహారువన్నెల బంగారపు పసుపూ. ఆ అందము నా కళ్ళను మిరుమిట్లు గొల్పింది. కాని వెంటనే తోచిందినాకు "ఈ పువ్వు ఒక అరగడియలో వాడిపోతుంది. అయ్యో! యీ అందమంతా నశించి పోవలసినదేనా?" అని చాలా బాధపడ్డాను. ఇంటికివెళ్ళి, ఆ పూలగుత్తిని నీళ్ళుపోసిన ఒకగ్లాసులోఉంచి, అలాగేచూస్తూ ఉండిపోయాను కొంత సేపు. అప్పుడు ఉన్నట్టుండి, నాలోఆలోచనకలిగింది. వెంటనే లేచివెళ్ళి ఒక నాలుగుపళ్ళగా మూలపడివున్న నారంగులపెట్టె, నామంచెలూ తీసుకుని, కాగితాన్ని సరిజేసుకుని ఆ పువ్వును చిత్రింపసాగాను.

(మిగతా 4 వ పేజీలో)

ప్రణాళికా వారోత్సవాలు

కరీంనగరం

కరీంనగరం, జూలై 17

కరీంనగరం జిల్లాలో ప్రణాళిక ప్రచార వారోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకొనుచున్నారు.

ప్రభాత భేరీతో ఉత్సవం ప్రారంభమైనది. గత ఆదివారం సాయంత్రం స్థానిక శాసనసభ్యుడు శ్రీ జె. చొక్కారావు గారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. రాత్రి వినోద కార్యక్రమం జరిగినది.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు (ఎం. ఎల్. ఏ.) గారి అధ్యక్షతన సాయంత్రం బహిరంగ సభ జరిగినది. సమావేశంలో పాల్గొనడానికి జిల్లా అధికారులంతా హాజరైనారు.

జిల్లా ప్లానింగ్ ఆఫీసరు తమ శాఖలపనులలో ప్రచార వార ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రచార సాధనాలు ప్రణాళికాభివృద్ధికే కాక సామాన్య ప్రజానీకపు సమ్మతానికీ, ఉత్సాహానికి ఉపయోగింపబ

10 వ సంయుక్త వారం!

సుబోధ్ ముఖర్జీ సమర్పించు

లవ్ మ్యారేజ్

SUBODH MUKERJI PRODUCTIONS
present

DEV ANAND
MALA SINHA

PRONOTI and ABHI
DIRECTED BY SUBODH MUKERJI MUSIC SHANKER JAIKISHAN

దేవానంద్, మాలాసిన్హా
అభిభట్టాచార్య, ప్రాణోతిఘోష్

ప్యాలెస్
హైదరాబాద్

అజంతా
సికింద్రాబాద్

ఆటల సమయాలు
8-30, 6-30, 9-30

-ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్-

(TRUPIX)

ముషీరాబాద్‌లో సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ

హైదరాబాద్, జూలై 17

ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టులను, కాంగ్రెస్‌ను ఇతోధికంగా ప్రతిఘటించే నిమిత్తం నగరంలోని ప్రజాసోషలిస్టు పార్టీకి చెందిన 800 మంది సభ్యులు సోషల్ డెమోక్రటిక్ పార్టీలో తేరుటకు నిశ్చయించారు.

ముషీరాబాద్ విభాగానికి చెందిన ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు, హైదరాబాద్ నగరశాఖ సంయుక్త కార్యదర్శి ఐన శ్రీ వి. ఎస్. వెంకటరంగం నాయుడు అధ్యక్షతన జూలై 10 వ తారీఖున సమావేశమై పై విధంగానిశ్చయించారు.

ముషీరాబాద్ ప్రాంతంలో సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీని ప్రచారం చేసే నిమిత్తం ఈ శ్రీదివిసభ్యులతో ఒక శాఖాత్మక సంస్థనూ కూడా వారు ఏర్పాటుచేశారు: శ్రీయుతులు వెంకటరంగం నాయుడు (కన్వీనర్). శ్రీయుతులు పి. వెంకటస్వామి, సి. రాజయ్య, బి. వెంకటస్వామి [సభ్యులు]గా పనిచేస్తారు.

Dr. S. M. Luqman

డా. ఎస్. ఎమ్. లుఖ్మాన్

శాస్త్ర సమ్మతమైన, కచ్చితమైన కంటి చికిత్సకు, ఇతర కంటి అవసరాలకు ఆంధ్రప్రదేశ్‌లో సుప్రసిద్ధులు.

జనతా ఆప్టిక్స్

ప్రొప్రయిటర్: ఎస్. ఎమ్. లుఖ్మాన్, కాంపాహి రోడ్, ఫోన్: నెం. 5141 వారితో సంప్రదించండి.

నక్షత్ర ఫలితాలు

టి. యస్. పి. శాస్త్రి

జూలై 19 నుంచి జూలై 25 వరకు

ధరలు:- వెండి, బంగారాలు 28 వరకునష్ట, గాయిభీ; 20 నుంచి 24 వైవ నిలకడ ఉండవు. 24, 25 తేది, పత్తి, నూలు 28 వరకు మంది. తరువాత హెచ్చు తగ్గులుగా ఉండును. నూనెలు, వేరు శెనగపప్పు మంది. ధాన్యాలు రాలు, అపరాలు అదుపులో ఉండును.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

ఈ వారం గురుడు ఒక్కడే అనుకూలంగా ఉన్నాడు. పరిస్థితులు చికాకుగా ఉన్నా, చివరికి అనుకూలత కల్గుతుంది. కుటుంబంలో విసుగుదల పెరుగుతుంది. ఖర్చులు ఎక్కువ కావచ్చు. సంతాన ఆరోగ్యం బాగుండదు. బంధు వర్గంతో అభిప్రాయ భేధాలు కల్గవచ్చు. వృథా నిందలువచ్చే సూచనలున్నవి. అర్థికంగా చెప్పుకోతగిన మార్పులుండవు. ప్రయాణాలు సాగవు. స్వెక్యులేషన్ వంటి అశాశ్వతమైన పనులకు పోవడం మంచిది కాదు. పుణ్యకార్యాలకు డబ్బు ఖర్చు అవుతుంది. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగంలో మాటపడవలసి ఉంటుంది. 19 అనారోగ్యం, ప్రయత్న భంగం, 20 నుంచి 24 విందులు, గౌరవ కార్యాలు, ధన ప్రాప్తి, బంధుమిత్ర దర్శనం. వస్తు వాహనాలు, 25 ధననష్టం, త్రిపుట.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి, మృగశిర 1,2)

ఈ వారంలో ముఖ్యమైన పనులకు ఆటంకాలు తొలగి, అవి సాధ్యమనికి వచ్చే సూచనలు ఏర్పడగలవు. ఆర్థిక నర్దుబాట్లు చేయ గల గుతారు. ధైర్య సాహసాలు పెరుగుతాయి. ఇతరులకు ఉపకారం చేయ గల్గుతారు. వివాహాలలో జయం కల్గుతుంది. అధికార్ల సహాయం పొందుతారు. బంధువులతో కొద్దిపాటి అభిప్రాయ భేధాలు రావచ్చు. సంతానంవల్ల అశాంతి కల్గుతుంది. కోర్టు వ్యవహారాలకు దూరంగా ఉండండి. శుభ కార్యాలలో గౌరవం పొందుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉంటాయి. ఉద్యోగం సుఖంగా ఉంటుంది. 19, 20, 21 దండుగ ఖర్చులు, అనారోగ్యం; అనుకోని ప్రయాణాలు, కార్యభంగం; 22 నుంచి 25 సంతోషం, గౌరవం, పెద్దల దర్శనం, విందులు, శుభ వార్తలు.

మిధునం

(మృగశిర 3, 4 ఆరుద్ర,పునర్వసు 1, 2, 3,)

కాలానుగుణ్యంగా నడచుకోవడం నేర్చుకుంటే మీకెట్టి చిక్కులు రావు. వారూ వీరు చెప్పే మాటలు నమ్మి అనవసరంగా సందేహాలు పెట్టుకోకండు. కుటుంబ విభేదాల వల్ల చికాకులు కలుగుతుంటాయి. బయట వ్యాపార, వ్యవహారాలలో జయం కల్గుతుంది. స్థిరాస్తికి సంబంధించిన పనులు సర్దుబాటు చేయగల్గుతారు. అధికార్లను కలుసు కుంటారు. దూర దేశం నుంచి శుభ సందేశాలు రావచ్చు. ఆదాయానికి మించిన ఖర్చులు చేస్తారు. పుణ్య కార్యాలు నెరవేరుతాయి, కోపం రాకుండా జాగ్రత్త పడండి. వృత్తి వ్యాపార ప్రయత్నాలు అనుకూలించ వచ్చు. ఉద్యోగంలో అనుకూలతా వార్తలు వింటారు. 19 వినోదాలు, సుఖ భోజనం. 20 నుంచి 24 త్రిపుట, డబ్బు ఖర్చు నిందలు, పని కార్యజయం, పెద్దల దర్శనం.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష)

మీ ఆలోచనలకు అడ్డుగే సంఘటనలకు సంబంధం ఉండదు. ఆదాయంలో చెప్పుకో తగిన అభివృద్ధి ఉండదు. ఖర్చులు, అప్పులూ తగ్గవు. కుటుంబ సమస్యలు విసుగుదల కల్గిస్తాయి. మీ ఆలోచనల వల్ల ఆరోగ్యం దెబ్బతినే సూచనలున్నవి, పిల్లల జీవితం స్థిరపడుతుంది. స్థిరాస్తివల్ల డబ్బుఖర్చు పెరుతుంది. ఎన్ని ఇబ్బందులు ఉన్నా మీ ఓర్పు మిమ్మల్ని కాపాడుతుంది. పుణ్య కార్యాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలు చికాకు కల్గిస్తాయి. ఉద్యోగంలో శ్రమ పెరుగుతుంది. 19, 20, 21 శుభవార్త, ప్రయాణాలు, ధనలాభం, విందు భోజనం, దైవ చింతన, 22 నుంచి 25 అనారోగ్యం, ధననష్టం, ఘర్షణ.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

ఈ వారంలో మీకు మొత్తం మీద అశాంతిగానే ఉంటుంది. గ్రహబలం అనుకూలంగా లేనప్పుడు మీ శక్తిసామర్థ్యాలు పనికి రాకుండా పోతాయిద్ది ఆరోగ్యం బాగుండదు. విసుగుదల, కోపం పెరుగుతాయి. డబ్బుకు కొద్దిపాటి ఇబ్బందులు వస్తాయి. తొందరపాటు వల్ల కొన్ని అసందర్భమైన ఆలోచనలు చేస్తారు. వాగ్వాదాలకు, పేచీలకు పోవద్దు. స్పెక్యులేషన్‌కు పోకుండా ఉండండి. ఆప్తులతో జాగ్రత్తగా మెలగండి. అధికారుల వల్ల నిష్ఠుర్యాలు రావచ్చును. ఖర్చులు తగ్గించ లేరు. అనుకోకుండా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాలు మందంగా సాగుతాయి. ఉద్యోగంలో సంతృప్తి ఉండదు. 19 నిందలు, అవమానం, పుణ్యకార్యాలు, గాయభీతి; 20 నుంచి 24 వైవ చింతన, కార్యసాధన ప్రయత్నం, ధైర్యం; 25 అనారోగ్యం, వివాదాలు, వస్తు ధన నష్టం.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1, 2)

మీకు యీ వారంలో అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. మీ పనులు చురుకుగా సాగుతాయి. ఆర్థికంగా మేలు కల్గుతుంది. సహోదరులకు సహాయం చేయ వలసి ఉంటుంది. శత్రువులు చేసే ప్రయత్నాలు సాగవు. పుణ్య శుభ కార్యాలు నెరవేరుతాయి. కుటుంబంలో ఆరోగ్యం బాగుండదు. అధికారులను కలుసుకుంటారు. కోర్టు వ్యవహారాలు జయప్రదంగా ఉంటాయి. ప్రయాణాల వల్ల కొన్ని పనులు సాధిస్తారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చేస్తారు. ఉద్యోగంలో అనుమానాలు తీరి పోతాయి 19,20,21 బద్ధకం, త్రిపుట, డబ్బు ఖర్చు, సంతాన విరోధం; 22 నుంచి 25 కార్యజయం, ధన లాభం శుభ వార్తలు, ఉపకార బుద్ధి.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

మీ కార్యక్రమాలలో అడ్డంకులు తొలగి,ముందుకు పోగలుగుతారు. తీరిక లేకుండా పెద్ద ఆలోచనల్లో మునిగిపోవడం వల్ల ఆరోగ్యం చెడవచ్చు. అప్పుడప్పుడు విసుగుదల, వైరాగ్యం పెరుగుతుంది. ఒక స్నేహితుడికి మీమాట సహాయం వల్ల గొప్ప ఉపకారం జరుగుతుంది. వస్తువాహనాల కొరకు డబ్బు ఖర్చు చేస్తారు. గొప్పవారి దర్శనభాగ్యం లభిస్తుంది. పుణ్యకార్యాలు నెరవేరుతాయి. స్థిరాస్తికి సంబంధించిన పనులు మందకొడిగా ఉంటాయి. ప్రయాణాలకు ఆటంకాలు కల్గుతాయి. నౌకర్లతో కోపంగా మాట్లాడుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉంటాయి. ఉద్యోగంలో మార్పులుండవు, 19 శుభవార్తలు, సాహస కార్యాలు, విందులు, 20 నుంచి 24 బద్ధకం, వృథా ఆలోచనలు, అనారోగ్యం డబ్బు ఖర్చు 25 కార్యసాధన, సంప్రదింపులు, ధన ప్రాప్తి.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో పనికి మార్పులు కొంతవరకు మీపురోభివృద్ధికి ఉపకరించవచ్చు. అయితే అనవసరపు పట్టుదలలకు వాగ్వాదాలకు పోవద్దు. రాజకీయాలకు దూరంగా ఉండడం మంచిది. ఒక్కొక్కసారిలో మీరు ఎంత తొందరపడతారో అంత జాప్యం జరుగుతుంది. ప్రతివారిని నమ్మి కొంత నష్టపడతారు. బంధు మిత్రుల కార్యక్రమాలు పైన పడతాయి డబ్బు రాబడిలో తృప్తి ఉండదు, సంతానం గురించి డబ్బు ఖర్చు పెరుతుంది కుటుంబ వాతావరణం మీరనుకున్నంత తృప్తిగా ఉండదు. వృత్తి వ్యాపారాలలో చికాకులు ఏర్పడుతాయి. ఉద్యోగంలో ఉత్సాహం పెరుగుతుంది. 19 అనారోగ్యం, డబ్బు ఇబ్బందులు 20, 21 శుభవార్తలు, ఆర్థిక సహాయం ప్రయాణాలు, 22 నుంచి 25 ఘర్షణ, అనుమానాలు, కార్య భంగం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఈ వారంలో మామూలుగా జరిగే నిత్య కార్యక్రమాలు తృప్తిగా గడిచిపోతాయి. మీకు అప్పుడప్పుడు తప్పుటడుగులు వేస్తున్నామనే అనుమానాలు వస్తూ ఉంటాయి. మిమ్మల్ని కొంతమంది అనవసర వ్యవహారాలకు ప్రోత్సహించి దండుగ ఖర్చులు చేయిస్తారు. నౌకర్లవల్ల చికాకులేర్పడవచ్చు. ప్రతీ చిన్న పనికి ఎక్కువ శ్రమ పడతారు. డబ్బు ఇబ్బందు లుండవు. కాని ఆదాయం పెరిగే అవకాశాలుండవు. బంధువర్గంలో నష్టాలు కలిగేసూచనలున్నవి. ఆరోగ్యం తృప్తిగా ఉండదు. ప్రయాణాలు మానుకోవడం మంచిది. వృత్తి వ్యాపారాలు తృప్తిగా ఉండవు. ఉద్యోగంలో మార్పులుండవు, 19 సుఖ భోజనం, గౌరవం, 20, 21 త్రిపుట, డబ్బు ఖర్చు, బద్ధకం; 22, 23, 24 శుభలేఖలు పెద్దల దర్శనం; 25 బంధు నిష్ఠూర్యం, డబ్బు ఇబ్బందులు.

మకరం

(ఉత్తరాషాఢ, 2, 3, 4 శ్రవణం ధనిష్ఠ 1, 2)

మీ వివేకం, బుద్ధి చాతుర్యం యీ వారంలో అంగరక్షల్లా పనిచేస్తాయి. మీ ప్రతిపత్తులు పదోవిధంగా మీకు చిక్కులు తెచ్చిపెట్టే ప్రయత్నాలు చేస్తారు. డబ్బు నష్టం కలిగే సూచనలున్నవి, స్థిరాస్తిని గురించి దండుగ వ్యవహారాలు రావచ్చు మీరు మంచిమార్గాన్ని పోతున్నా, నిందలు వస్తాయి, మీరు అన్నిటిని సమర్థతతో తప్పించుకుంటారు. ఖర్చులు పెరిగిపోతాయి, కుటుంబ పెద్దలతో అభిప్రాయభేదాలు ఏర్పడవచ్చు. వృత్తి, వ్యాపారలు మామూలుగా గడిచిపోతాయి. ఉద్యోగంలో సంతృప్తి ఉండదు. 19 డబ్బు ఇబ్బందులు వృథా ప్రయత్నాలు; 20, 21 అధికార్ల దర్శనం, గౌరవం, స్త్రీసుఖం పెరుగుతుంది. 19,20,21 కార్యజయం; అధికార్లదర్శనం, ధనలాభం; 22,23,24 ధనప్రాప్తి, పెద్దలదర్శనం, కార్యజయం; 25 కుటుంబ చికాకులు, విసుగుదల.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో మీకు కొంత లాభంగా అభిస్తున్న శుభవార్తలు వింటారు. వ్యవహారరంగంలో జయంకల్గుతుంది. మీకు సహాయంచేసే ధనవంతుల పరిచయం కల్గుతుంది. ప్రయాణాలుచేస్తారు. అధికారులతో ఆలోచనలవల్ల బలహీనత ఏర్పడవచ్చు కుటుంబంలో అభిప్రాయభేదాలు కల్గవచ్చు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కల్గుతుంది. శుభకార్య సంబంధమైన ఆలోచనలు అనుకూలిస్తాయి వృత్తివ్యాపారాలలో అభివృద్ధి ప్రయత్నాలుచేస్తారు. ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది. 19,20,21 కార్యజయం; అధికార్లదర్శనం, ధనలాభం; 22,23,24 ఆరోగ్యం, ధనవ్యయం, త్రిపుట; 25 సంఘగౌరవం సుష్టాన్నభోజనం కార్యజయం.

పుస్తక సమీక్ష పోటీ

హైదరాబాద్, జూలై 17

"విశాలాంధ్ర" ప్రజాసామాన్యంలో పుస్తకాలు చదివే అలవాటును ఇతోధికంగా పెంపొందింపజేయడానికై నిజాం దరాబాదులోని ఆంధ్రప్రదేశ్ బుక్‌డిస్ట్రిబ్యూటర్సువారు ఒకపథకం తయారు చేసారు. దేశంలోని పుస్తకాభిమానులకు కాలక్షేపానికి కాలక్షేపమూ, విజ్ఞానానికి విజ్ఞానమూ కల్పించడంతోపాటు అదృష్టవంతులైన 28 మందికి 5 రూపాయల మొదలు 100 రూపాయలవరకు, మొత్తం మీద 800 రూపాయల బహుమతులు కూడా లభిస్తాయి. అంతేకాక బహుమతి పొందిన పుస్తక సమీక్షలను ఆంధ్ర సచిత్ర వార పత్రిక గ్రంథ సమీక్ష పుటలో ప్రకటిస్తారట.

ఈ పోటీ ఆగస్టు 14 వ తేదీతో ముగుస్తుంది. ఈ పోటీలో పాల్గొనదలచిన వారు దక్షిణ భాషా పుస్తక సంస్థ వారి సహకారంతో ఇంతవరకూ ప్రకటింపబడిన 80 పుస్తకాలలో దేనినైనా ఒక దానిని గురించి సమీక్ష వ్రాసి పంపాలి. అనుకూలమైన వైనా సరే, ప్రతికూలమైన వైనా సరే, అవి క్లుప్తంగా, నిష్పాక్షికంగా ఉండాలి, పోటీ చేయదలచిన వారు ఈ పుస్తకాలను దగ్గరలో ఉన్న గ్రంథాలయం నుండి తెప్పించో వచ్చు. లేదా సమీపంలోని బుక్‌షాప్‌లో గాని, న్యూస్ ఏజెంటు వద్ద గాని కొనవచ్చు. ఎక్కడా అవి దొరకక పోతే నిజాందరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు వారికి నేరుగా వ్రాసి తెప్పించుకోవచ్చు.

సమీక్ష తెలుగులో ఉండాలి. పోటీదార్ల సొంత రచనలై ఉండాలి. ఈ సమీక్షల నన్నిటినీ ఆంధ్ర వార పత్రిక సంపాదక వర్గం వారు పరిశీలిస్తారు. వారి నిర్ణయమే తుది నిర్ణయం.

ఈ పోటీలో పాల్గొన దలచినవారు ఇంకా ఏవైనా వివరాలు కావలిస్తే, ఆంధ్ర ప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, కాప్టిపతి రోడ్డు, సికిందరాబాదు వారికి వ్రాసి తెలుసుకోవచ్చు.

రాజకీయ వార్తలు

స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీలతో సంబంధం లేని పద్ధతిపై పోటీ జరియడానికి గాను శ్రీ వందేమాతరం రామచంద్రరావు అధ్యక్షతన నగరంలో ఒక పురజనుల సంఘం ఏర్పడింది. జూలై 12 వ తారీఖున థియొసాఫికల్ హాలులో జరిగిన ఈ సభలో జంట నగరాలలోని పురప్రముఖులు కొందరు పాల్గొన్నారు.

* * *

"నాగార్జున ఆయుర్వేద సహకార సంఘం" అనే నూతన సహకార సంఘం ఇటీవల హైదరాబాద్‌లో రిజిష్టరయినది. ఈ సంఘం ఆయుర్వేద వైద్యరంగాలలో మందులు సాగించడానికి శాస్త్రీయంగా మందులు తయారు చేయడానికి తగిన అవకాశాలు కల్పిస్తుంది.

* * *

హిందూ ఫుట్‌బాల్ శిక్షణ పాఠశాల ఫైనల్ పోటీలకు అధ్యక్షత వహించి బహుమతులను పంచిపెట్టడానికి, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నమ్మతగినారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పాఠశాల కార్యదర్శి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ ఫైనల్ పోటీలు జరిగే తేదీని త్వరలో నిర్ణయించటం జరుగుతుందని తెలియ జేశారు.

డబ్బు ఇబ్బంది; 22, 23, 24 కుటుంబ చికాకులు, బద్ధకం, అనారోగ్యం, 25 శుభవార్తలు, సౌభాగ్యం.

కుంభం

(ధనిష్ఠ 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఈ వారం మీకు యోగదాయకంగానే ఉంటుంది. ప్రతీపనియందుమీరు శ్రద్ధవహించి పూర్తిఅయ్యేవరకు పట్టుదలతో పనిచేస్తారు. పెట్టుబడులు పెంచడానికి ప్రయత్నాలు జరుగుతాయి. డబ్బురాబడి కొరకే అవకాశాలేర్పడతాయి. శత్రువులు కల్గించిన ఇబ్బందులను ఎదుర్కొనగల్గుతారు. గాయాలు, అనారోగ్యం తటస్థించ కుండా జాగ్రత్త పడండి. చోరులవల్ల వస్తువస్త్రం కల్గేఅవకాశాలున్నవి. భాగస్వాములతో జాగ్రత్తగా మెలగాలి. వృత్తివ్యాపారాలు అభివృద్ధిగా ఉంటాయి. ఉద్యోగం గౌరవంగా జరిగిపోతుంది. 19 ఆప్తులసహాయం సంఘగౌరవం, సౌభాగ్యం; 20, 21 త్రిపుట, ధనవ్యయం, లాభంలేనిపనులు, 22,23,24 ధనప్రాప్తి, పెద్దలదర్శనం, కార్యజయం; 25 కుటుంబ చికాకులు, విసుగుదల.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో మీకు కొంత లాభంగా అభిస్తున్న శుభవార్తలు వింటారు. వ్యవహారరంగంలో జయంకల్గుతుంది. మీకు సహాయంచేసే ధనవంతుల పరిచయం కల్గుతుంది. ప్రయాణాలుచేస్తారు. అధికారులతో ఆలోచనలవల్ల బలహీనత ఏర్పడవచ్చు కుటుంబంలో అభిప్రాయభేదాలు కల్గవచ్చు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కల్గుతుంది. శుభకార్య సంబంధమైన ఆలోచనలు అనుకూలిస్తాయి వృత్తివ్యాపారాలలో అభివృద్ధి ప్రయత్నాలుచేస్తారు. ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది. 19,20,21 కార్యజయం; అధికార్లదర్శనం, ధనలాభం; 22,23,24 ఆరోగ్యం, ధనవ్యయం, త్రిపుట; 25 సంఘగౌరవం సుష్టాన్నభోజనం కార్యజయం.

రేడియో

సోమవారం, జూలై 20, 1959

హైదరాబాద్ (ఎ)

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (స్టూ.8) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని త్యాగరాజ సంకీర్తనలు 7-00 తెలుగులో వార్తలు 7-15 పాండురంగ్ పరాటే, సితార్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందుస్థానీ సంగీత పాఠం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే) 1-00 శ్రీ. ఆంజనేయులు: వీణ 1-30 పాండురంగ్ పరాటే, సితార్ 1-50 తెలుగులో వార్తలు 2-00 పదొలిన్: నిలయ విద్యార్థులు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థుల కు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. 3-45 పాఠశాల ప్రసంగం 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వినోద కార్యక్రమము [హిందీ] 7-00 తెలుగులో వార్తలు 7-15 కథానిక (ఉర్దూ) 7-30 యూనివర్సిటీలకు పైన్సు వార్తావాహిని 7-45 త్యాగరాజ పల్లోడ భక్త విజయము సంగీత నాటిక (విజయవాడ నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు: 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అపరాధి: నాటిక (మద్రాసు నుండి రిలే) 10-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 లలిత్ సంగీత్ (గ్రా. 8.) 2-30 శ్రీ. ఆంజనేయులు: వీణ 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. 3-45 హైదరాబాద్ ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, రసాయనిక ఎరువుల వాడకము, వ్యవసాయ గోష్ఠి, ఫిల్మ్‌గీతం (గ్రా. 8) 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-15 లలిత్ సంగీత్: పి. వి. విఠల్ 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, వాద్య సంగీతం 6-40 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 పాండురంగ్ పరాటే: సితార్ (హైదరాబాద్ నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము పాటలు (గ్రా. 8.) 1-00 తుమ్మలంకర శాస్త్రి: వీణ (గ్రా. 8) 1-30 శాస్త్రీయ సంగీతం (గ్రా. 8.) 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రసార సమాప్తి. 3-30 ప్రోడిలు కోరిన పాటలు [గ్రా. 8) 3-45 పాఠశాల ప్రసంగము (హైదరాబాదు నుండి రిలే) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము ఫిల్మ్ గీతం (గ్రా.8) 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 విశ్వవిద్యాలయాలకు 7-45 రేడియో నాటకవారము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 శ్రీ. ఎమ్. కరియప్ప, ఆంగ్లమున ప్రసంగము 9-30 "అపరాధి": నాటిక (మద్రాస్ నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సిరిసిల్లలో సాహితీ సమ్మేళనం

సిరిసిల్లా, జూలై 16

సిరిసిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో 19వ తేదీ ఆదివారం ఉదయం శ్రీ ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గారి అధ్యక్షతన సాహితీ సమ్మేళనం జరుగును ఈ సభలకు దిగువకర్ల పెరకటావ ధానిగారు ప్రారంభిస్తారు. ఆంధ్ర దేశ ప్రముఖులైన క్రీయుతులు లక్ష్మణ శాస్త్రి, సి. రంగాచార్యులు, దాశరథి, సి. నారాయణరెడ్డి మొదలగు వారు పాల్గొంటారు ఈ సభల సందర్భంలో సాహితీ ప్రియులైన శ్రీ కె. బూమయ్య సారుగారి షష్టిపూర్తి సన్మానం కూడా జరుగుతుంది. 20 వ తేదీన శ్రీ నారాయాంధ్ర భాషా నిలయ ప్రారంభోత్సవం జరుగుతుంది, ప్రముఖ కళాకారుడు శ్రీ వేణు మాధవుగారు ఈ సమావేశంలో పాల్గొంటారు.

పరిమళపరిపూర్ణతకు
సూర్జహాన్
పౌడరాయిల్స్-సెంట్స్-టాల్కం పౌడర్లు వగైరాలు తప్పక వాడి ఆనందించండి.
సూర్జహాన్ సెంట్స్ కంపెనీ
పిఠాపురం ఆంధ్ర

త్వరలో వస్తోంది!

రమణ బి. దేసాయి కృత
గృహలక్ష్మి

గీత: భరత వ్యాస · దర్శకత్వం: రమణ బి. దేసాయి · సంగీత: అవినాశ వ్యాస · కథ: కె. జి. పటేల్

కళాకారులు: పద్మిని · శ్యామ · ఆంధ్ర నటనా పవార్

నటీనటులు: పండరీబాయ్, సాహుమోడక్, లలితాపవార్

మీ అభిమాన థియేటర్లలో ఎదురు చూడండి!

—శ్రీ జాలాజీ పిక్చర్స్ రిలీజ్—

(NIMA)

10వ సంయుక్త వారం!

జీవితాదర్శం త్యాగమేనా!



గాథను

నవరసభక్తి ఫలించు నాడు.....

మాయాబజార్ లక్ష్మి లో చూడండి!

G.V.RAO

నవయుగ

జమున, గుమ్మడి, గిరిజ, హరనాథ్, రమణారెడ్డి, సూర్యకళ

సాగర్-హైదరాబాద్ చిత్ర—సికిందరాబాద్

నేడు మూడు ఆటలు: 2-15, 6-15, 9-30

(Nima)

నేడే చూడండి! నేడే చూడండి!!

ఏ. ఆర్. జమీందార్ సమర్పించు

తూఫానీ తీరందాజ్

శాంతకుమారి, కమలన్, షేక్, పి. జీవీ, నున్‌తున్, కొత్త నటుడు దీప్‌కుమార్

కృష్ణ పిక్చర్‌హౌస్ సుభాష్
హైదరాబాద్ హైదరాబాద్ ముషీరాబాద్

ఆటల సమయాలు: 8-30, 6-30, 9-30

(TRUP'X) -శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్-

నేడే చూడండి! నేడే చూడండి!!

పురజనుల కోరికపై ప్రదర్శింపబడుతున్న ఈ చిత్రం 5 రోజులు మాత్రమే ఉంటుంది

నవకేతన్ సమర్పించు

కాలాపాని

దేవానంద్, మధుబాల, నళినీజయవంత్, కిషోర్ సాహు, నజీర్ హుసేన్, ఆగా, సప్రూ

దర్శకత్వం రాజ్ ఖోస్లా సంగీతం ఎస్. డి. బర్మన్

ప్రభాత్—హైదరాబాద్

ఆటల సమయాలు: 8-30, 6-30, 9-30

(Trupix) -శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్-

పురజనుల సంఘ కార్యనిర్వాహక వర్గం

హైదరాబాద్, జూలై 18

పురజనుల సంఘానికి శాశ్వతాధ్యక్షులుగా ఎన్నుకోబడిన శ్రీ వందే మాతరం రామచంద్రరావు (ఎం.ఎల్.ఎ) ఈ క్రింది వారిని కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా నామినేట్ చేశారు: శ్రీయుతులు వి. వీరభద్రరావు, గోవిందాచారి, మాగన్‌చంద్ చేదీ, మేడపైన ప్రస్తుతానికి సంఘ కార్యాలయమైనా నారాయణ్ (ఉపాధ్యక్షులు), హాఫీ లయం పనిచేస్తుంది.

జుడ్డిక్, టి గోవిందసింగ్, బి. మల్లికార్జున్‌రావు [కార్యదర్శులు], రఘునాథ్ అగర్వాల్ [కోశాధిపతి] గా పనిచేస్తారు.

పురజనుల సంఘం నియమావళిని, కార్యక్రమాన్ని తయారుచేసే సంఘానికి శ్రీ బి. సి. జైన్ అధ్యక్షులుగా పనిచేస్తారు. మొఘంజాహి మార్కెట్ దగ్గర వినాయకరావు బిల్డింగ్స్ దగ్గర పురజనుల సంఘం కార్యాలయం ఏర్పాటు చేయబడింది.

అతి త్వరలో వస్తోంది!

"శ్రీ రామభక్తహనుమాన్", "జింబో" వంటి ఉత్తమ చిత్రాలను సమర్పించిన

బసంత్ పిక్చర్స్‌వారి మూడవ పౌరాణిక చిత్రం

వీర ఘటోత్కచ

(గేవాకలర్ సీనులతో)

మీ అభిమాన థియేటర్లలో ఎదురు చూడండి!

-చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్-

(NIMA)

50 వ రోజుకు సమీపిస్తోంది!

కృష్ణటాకీస్‌లో - సూర్యాపేట

ఆగండి!

ఆకపిల్లున్న అమ్మల్లారా! అల్లుళ్ళను వెతికే అయ్యల్లారా! "కూతురు కాపురం" చూడండి!

చూసి నీతులు తెలుసుకోండి తెలిసి నిర్ణయాలు చేసుకోండి! ఆస్తుల కోసం ఆశపడేవు—మోటార్లకోసం మోజుపడేవు! బంగారంలాంటి మీ కూతుళ్ళను—కార్యాన లేని కుక్కిచేతుల! ముంచివాళ్ళున్నారు—చెడ్డవాళ్ళున్నారు, తొందరపడి తప్పుడుమార్గాన పడకండి! తప్పవాళ, లక్ష్మీదేవిలాంటి మీకూతుళ్ళ జీవితాలు కాటకప్రాయమైతే, కళ్ళు నళ్ళి మీసుకుని ఏడుస్తూంటే, కుమిలిపోయేవు మీకు పిచ్చెక్కిపోయేవు —తొందరపడకండి తల్లుల్లారా!

"కూతురు కాపురం" చూడండి! మీ బిడ్డను ఎవరికివ్వాలో అప్పుడు నిర్ణయించుకోండి!

ఇంకా: ఇప్పుడు దిగ్విజయంగా నడుస్తోంది:

ప్రభాత్ టాకీస్ నిజామాబాద్

(TRUPIX)

జీవితం ఆనందమయం

[2 వ పేజీ తరువాయి]

ఒక గడియ గడిచాక, నాకు కలిగిన ఆనందానికి మేరలేదు. నా యెదుట కాగితముపైని జీవకళతో కాండకన్నున్న నా మెట్ట తామర పువ్వును చూచి నేను ఎంత మురిసి పోయానో తెప్పలేను! నీటిలో ఆ పువ్వు సాయంత్రానికి వాడిపోయింది. కాగితముపైన నా పువ్వు ఇప్పటికీ ఉన్నది. మనస్సు బొత్తిగా బాగులేనప్పుడూ, ఏదో భరింపరాని నిస్పృహతో ఆత్మ కృంగిపోతూన్నప్పుడూ, యీ బొమ్మ ఎంత నాకు ఉత్సాహాన్ని, ఎంత శాంతినీ, ఎంత ఆత్మ విశ్వాసాన్నీ కలిగిస్తుందో తెప్పలేను.

మరో పర్యాయమూ అంతే. నాకు శాస్త్రగులాబీతో కలిసిన ఏనుగు దంతపు ఛాయ దేహ శాంతి చాలా యిష్టము. నేను చిత్రింపకలిగిన శ్రీరూప చిత్రాలకు యిటువంటి దేహ శాంతి నియ్యాలని చాలా ప్రయత్నించాను. కాని, కుదురలేదు. ఎర్రగులాబీ ఎరుపువచ్చింది. కుందనపుఛాంతి తెప్పించగలిగాను. కాని, నేను కోరిన ఛాయతెప్పించ లేక పోయాను ఎంత ప్రయత్నించినా. ఆఖరికి, ఒకసారి, కళ్ళు రెండూ గట్టిగా మూసుకొని, ఒక మోస్తరు తపస్సు చేసాను. కాస్సేపు, తరువాత కళ్ళుతెరచి కుంచె తీసుకొని యింతవరకు కలిపి ఉంచిన రెండు రంగుల లోనూ, మరో మూడు రంగు చుక్కలు కలిపి రెండే రెండు చుక్కలు కలిపి రంగరించి, బొమ్మపై చిత్రించాను గదా, నా కళ్లను నేనే నమ్మలేక పోయాను! ఇన్నాళ్లుగా నేను కోరిన దేహచ్ఛాయ ఆఖరికి దొరికింది. ఎంత సహజంగా, ఎంత అందంగా నిగనిగలాడు తోంది! ఎంతటి అదృష్టవంతుణ్ణి నేను."

ఇంకొక సారి, ఒక ప్రఖ్యాత నటిమణి చిత్రపటము పూర్తి చేసి, బొమ్మ అంతా ముగించి, కంటి పాపలను మాత్రము, చిత్రింపకుండా, ఏదో పనిమీద వెళ్ళినట్టు అవతలకు వెళ్ళి, అలా కాసేపు తిరిగి వచ్చి, నన్నాని కుంచెతో చీమకలశాయ లంతలేని కారు నల్లని చుక్కలుంచాను కంటి పాపలుగ. అబ్బ! నా యెదుట ఉన్న బొమ్మ ఎంత అద్భుతంగా, ఎంతగా, మారిపోయిందో చెప్పలేను! ఆ బొమ్మేకాదు! గది కంతా కూడా ఒక క్రొత్త జీవకళ, ఒక వింత చైతన్యము కలిగింది. నిర్జీవమైన ఒక వస్తువుకు ఆయువు పోసినంత గొప్పగా తోచింది అప్పుడు, కాని, ఆ నిముషము గర్వింప తగిన నిమిషము కాదు, వినమ్రతతో, భక్తితో కృతజ్ఞతతో మోకరిల్ల వలసిన పవిత్ర సమయము అది. ఇటువంటి నిమిషాలే జీవితాన్ని ఆనందమయంగా చేసవి.

చిత్రకళ కంటే కూడా, జనులకు ఎక్కువ రసాస్వాదన కలిగినది సంగీత మనుకుంటాను. మానవుడు తన నిరంతర రాన్వేషణలో ఎన్నో, ఎన్నో, గొప్ప విషయాలు సాధించి ఉండవచ్చును. కాని వీటి అన్నిటికంటే కూడా గొప్పదీ, శాశ్వతానందకరమయినదీ, అతడు పరిణతికి తెచ్చిన సంగీత కళ, ఎటువంటి వింత వింత అనుభవాలను కలుగజేసుంది. మన ఆత్మలో ఈ సంగీత కళ. ముఖ్యంగా, నా అనుభవంలో, పాశ్చాత్య సంగీతాన్ని ఆలకిస్తున్నంత సేపూ మన అంతర్ చక్షువుతో ఎన్నో ఎన్నో సుందరాతి సుందర దృశ్యాలను చూచి ఆనందింపగలుగుతాము, ఇట్టి ఆనందాను భూతికి హద్దు లేదు. రసన అనే లెక్కలతో రమ్యం అనే ఆకాశంలో యదేచ్ఛా విహారం చెయ్యవచ్చును సంగీతము సహాయమున. ఎడతెగని అన్వేషణ పైకి చెప్పుకోని మూగ బాధ.

భయంకరమైన ఒంటరితనము, క్షణక్షణమూ మారిపోతూన్న ప్రకృతి వైచిత్రి, బహురూపమైన జీవన మాధుర్యము, హృదయాంచలాలు వింతగా చిగురించే ఆశాభావము ఇటువంటివి ఎన్నో ఊహించి, అనుభవించి, ఆనందింపవచ్చును సంగీతము ద్వారా,

ఐతే ఒకమాట, ఇంతటి ఆనందాన్ని పూర్తిగా అనుభవిస్తూ, మన జీవితానికే ఒక పరిపూర్ణత కలుగజేసుకోవాలీ అంటే, యీ ఆనందాన్ని మరితో సమానంగా పంచుకోగల మరో వ్యక్తి అత్యవసరము. పుష్ప పుష్పవంటి వెన్నెల అంతా వృథా అ పించదూ మాడా ఒకరులేకపోతే అద్భుతమైన సంగీతము కూడా అర్థవిహీనంగాతోస్తుంది. అందలి గీతో ఒక రాగచ్ఛాయను మన నేను మూడూ, మనతో కలిసి గుర్తింపలేకపోతే. అదుగో అపూర్వాస్తమయ సుందర దృశ్యంలో తూడ్డీ అద్భుతమైన ఆ నీలిమ!" అంటూనో, మనకు వెంటనే జ్ఞాపకము రానీ హాసీలిల కమలమ్" అనో ఒక వంపులు తన కోమల కంఠ స్వరంతో పూజ చేసేనో, మనకు అపరిమితమైన ఆనందాన్ని కలుగజేసే వ్యక్తి సహవాసమే మన జీవితానికి నిండు కలిగినున్నది.

కాని, ఎంతఅద్భుతంగా ఉన్నా, యిటువంటి జీవితానికి శాశ్వతము కావాలని నేను కోరను, ఈ మహా పాటకానికి భరత వాక్యము ఏ నిమిషమయినాదినడానికి నా వీనులు సిద్ధము ఇంకాక అనుపన్న మంచుముత్యపు మనుగడ ఎంత శాశ్వతమయినదీ! కొమ్మపయి శారీరత్నము ఎంత కాలముంటుందీ! కన్నులు మిరుమిట్లుగొలిపే ఆ నీలతారకా చిటుక రెక్కలు ఏ నిమిషమునా ముడుచుకుపోవచ్చును. కాని, ఉన్న ఒక్క క్షణమునా, గడియనా, రోజయినా అవి అద్భుతమయిన ఆనందాన్ని ఆత్మ విశ్వాసాన్ని ప్రతిబింబించాయి. నా జీవితమూ అలాగే ఉండాలని నా ఆశ.

ఐతే ఒక్క కోరిక; కనులు మూసబడేముందు మాత్రము నా అర్ధనిమీలిత నేత్రాలముందు కనిపించాలి నాకు; వికసిస్తూ వికసిస్తూన్న రెండు గులాబీ పువ్వులు ఒకటి ఎర్ర గులాబీ, ఒకటి తెల్ల గులాబీ. అంతులేని అన్వేషణకు అర్థాలు ఎర్ర గులాబీ; స్వచ్ఛమయిన స్నేహానికి సంకేతము తెల్ల గులాబీ. వీనిని చూస్తూ పరమానందముతో కళ్లు మూసాను "అహో! జీవితమే ఆనందమయము" అనుకుంటూ.

(ఆకాశవాణి సౌజన్యంతో)

ఆంధ్ర చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

జూలై 25 న చీరాలలో ఏర్పాటు

హైదరాబాద్, జూలై 18

ఆంధ్ర చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జూలై 25వ తేదీ ఉదయం చీరాలలోని యూనిటీ హౌస్ లో ఏర్పాటు చేయబడినది. ఈ సమావేశంలో చేనేత పని వారికి సంబంధించిన ప్రస్తుత సమస్యలు, చేనేత బట్టల వ్యాపారంలో ఏర్పడిన మాంద్యం మొదలైన విషయాలను చర్చిస్తారు.

ప్రణాళికా వారోత్సవాలు

(2 వ పేజీ తరువాయి)

న్నత పాఠశాల విశాల మైదానంలో సమావేశమైనారు.

జిల్లా విద్యాధికారిణితో సహా ఉపన్యాసకులు, శ్రీ అంజయ్యగారి అధ్యక్షతన వేదిక నలంకరించి ఉపన్యాసాలు సాగించారు. అనంతరం బుర్ర కథలు, జానపద నృత్య గీతాలు ఆధిగా గల వినోద కార్యక్రమాలు జరిగినవి.

గద్వాల

గద్వాల, జూలై 17

ఈ నెల 12 వ తేదీ సాయంకాలం స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో ప్రణాళికా సప్తాహమహాసభలు జరిగినవి. మహాసభకు మహబూబ్‌నగర్ జిల్లా ప్రణాళికాభ్యుదయ ఉపాధ్యక్షులు శ్రీ పాగ పుల్లారెడ్డిగారు అధ్యక్షత వహించారు. గద్వాల అసిస్టెంటు కలెక్టరు శ్రీ రమేశ్ బ్రోవరుగారు మహాసభను ప్రారంభించారు. తహశీల్దారు జి. నారాయణ రావు గారు న్నూ, బి. డి. ఓ. సూర్యనారాయణగారున్నూ, స్థానిక పురపాలక సంఘాధ్యక్షులు సి. బి. నాయుడుగారున్నూ, ప్రజా పరిషత్ రెడ్డిగారున్నూ ప్రణాళిక యొక్క లక్ష్యాలను వివరించారు.

అసిస్టెంటు కలెక్టరుగారు తన ప్రారంభోపన్యాసంలో మనపూర్వుల మహోత్తర త్యాగములవలన బహుశాలను అంటిపెట్టుకొనియున్న జాతిసత్వము వైదొలగినదని, అనతికాలములోనే అభివృద్ధి సొనర్చుటకు అనువగు ప్రణాళికా రచన 1951 లో నేరవేర్చుకొన్నామనియు, మొదటి పంచవర్ష ప్రణాళిక దేశ స్వయంసమృద్ధికి చాలాదోహదము చేసినదనియు అన్నారు. ప్రణాళిక కేవలము ధనవ్యయమే కాదనియు, అది మానవ జీవితోన్నతికి సహకారియై మానసిక పరివర్తన కలిగించునదియు ప్రజలు శాసనసభయక తగాదాలకు లోను కారాదని, ప్రభుత్వము పరార్థము చేసుకోరాదని అన్నారు.

శ్రీ పాగ పుల్లారెడ్డిగారు మాట్లాడుతూ ప్రణాళికవల్ల దేశం యేవిధంగా మెరుగవుతుందో వివరించారు. మానవ జీవితోన్నతికి ప్రణాళిక పరిపథంగా దోహదకారి అగునో సమగ్రంగా తెలుసుకోవాలన్నారు. కాలూకా అభివృద్ధి గురించి మాట్లాడుతూ గద్వాల, అలంపూరు తాలూకాలు కృష్ణా, తుంగభద్రల మధ్యన్న మగుటచే కాకపోకలకు యిబ్బందియుండి, అభివృద్ధికి యెక్కువ అవకాశము లేకపోయినదని అట్టి పరిస్థితి యికముందు ఉండబోదని అన్నారు. తుంగభద్ర జలాలు పూర్వము అమరుకున్నట్లు గద్వాల, అలంపురము తాలూకాలకు యివ్వనుని మైసూరు ప్రభుత్వము వెళ్లడి చేసినదనియు, దీనికి ప్రజలందరి తీవ్రనిరసన కావలెననియు; అవసరమైతే దానిని కేంద్రప్రభుత్వ దృష్టికి తెచ్చి, తుంగభద్ర నదీజలాలు యీ తాలూకాలకు వచ్చునట్లు చూడాలని శ్రీ పుల్లారెడ్డి అన్నారు. మహాసభకు యెక్కువగా వచ్చిన విద్యార్థులనుద్దేశించి గద్వాలలో ఆర్టు, సైన్సు, కామర్సు కళాశాల స్థాపన ఎంతైనా అవసరమని, మిక్కిలి బారిద్యముతో బాధపడుచు పైచదువులు చదువలేని విద్యార్థులకు పైకళాశాల మహోపకారి కాగలదని, దానినిస్థాపించుటకు ఉదారులగు తాలూకా పౌరుల సహాయ మెంతైనా అవసరమనియు, దానికి కాయకష్టుల కృషి చేయాలని శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

నిర్ణయించిన విధముగా ఈ సభ ముగిసినదనియు, ఆ తరువాత ఊరేగింపు జరిగినదనియు, ఊరేగింపు ఆలంపూరు తాలూకా ప్రజలు ఎంతో ఉత్సాహముతో పాల్గొనినార